# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 263, | పేజీలు -12 | బుధవారం - 30 - జూలై - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ఆహ్వానం లేకుండా పాక్‌కు వెళ్లింది ఎవరు?

## సీజ్ ఫైర్ నిర్ణయం ఎవరిది?

పహల్గాం ఘటన.. పూర్తిగా భద్రతా వైఫల్యమే

అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందే ప్రయత్నాలు చేస్తున్నారు

ప్రతీరోజు 1,000 నుంచి 1,500 మంది పర్యటించే ఆ ప్రాంతంలో ఒక్క సైనికుడు కూడా కాపలాగా ఎందుకు లేడు?

వాళ్లు ప్రభుత్వాన్ని నమ్మి అక్కడికి వెళ్తే.. ఈ ప్రభుత్వం దేవుడ్ని మీద భారం వేసి వాళ్లను అలా వదిలేసిందా?

ఉగ్రదాడికి రక్షణమంత్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యత వహించారా? రాజీనామా చేశారా?.




ఢిల్లీ: పహల్గాం ఘటన.. పూర్తిగా భద్రతా వైఫల్యమేనని పైగా అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా.. ఇటు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, అటు రాజ్యసభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగించారు. పర్యాటక ప్రాంతంలో భద్రత లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆమె విమర్శలు గుప్పించారు. "ఈ అంశంపై రక్షణ శాఖ మంత్రి గంటసేపు మాట్లాడారు. అధికార కూటమి ఎంపీలు కూడా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై పోరు, జాతీయ భద్రత, చరిత్ర.. ఇలా అంశాలన్నింటిపై మాట్లాడారు. కానీ, ఒక్క విషయాన్ని వదిలేశారు. అసలు ఆ దాడి ఎందుకు?.. ఎలా జరిగింది? అనేది.. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో కుటుంబ సభ్యుల కళ్లెదుటే 26 మంది చంపారు. అసలు ఆ ఉగ్రదాడి ఎందుకు.. ఎలా జరిగిందో మాత్రం కేంద్రం చెప్పడం లేదు.

కశ్మీర్‌లో ఉగ్రవాదం ముగిసిన అంకమని, అక్కడ పర్యటించాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. కానీ.. జరిగింది మరొకటి. శుభం ద్వివేదీకి వివాహమై ఆరు నెలలే అయ్యింది. ఏప్రిల్ 22వ తేదీన అందరు పర్యాటకుల్లాగే ఆ జంట విహారంలో మునిగిపోయింది. సరిగ్గా అదే సమయంలో అడవుల్లో నుంచి వచ్చిన ఉగ్రవాదులు వాళ్లపై తెగబడ్డారు. భార్య కళ్ల ముందే శుభంను చంపేశారు. గంట వ్యవధిలో మరో 25 మందిని చంపేశారు. మిగతా.. 2లో

### హిమాచల్ ప్రదేశ్ ను ముంచెత్తిన వరదలు..

## మండి జిల్లాలో బీభత్సం..



- మంగళవారం తెల్లవారుజామున కుండపోత
- కొట్టుకుపోయిన వాహనాలు.. రోడ్లు ధ్వంసం
- లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లోకి చేరిన వరద

## 'దైనిక్ జాగరణ్'కు వ్యాసం రాసిన సోనియాగాంధీ

## ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ



గాజా సంక్షోభంపై మోదీ మౌనాన్ని తప్పుబట్టిన సోనియా

రాజ్యాంగ విలువలకు ద్రోహం చేస్తున్నారని మండిపాటు

ఢిల్లీ: గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంక్షోభంపై 'నీచమైన మౌనం' వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గాజా ప్రజలకు మద్దతుగా భారతదేశం 'స్పష్టమైన, ధైర్యవంతమైన' వైఖరిని తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఆమె వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు. 'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో



### బీసీ బిల్లు సాధన కోసం

## మూడు రోజుల దీక్ష

- బీసీ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేస్తానన్న కవిత
- ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు దీక్ష అంటూ ప్రకటన
- బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష



## కన్వర్ యాత్రికులతో వెళ్తున్న బస్సుకు ప్రమాదం.. 18 మంది మృతి!

ఝార్ఖండ్‌లోని దేవఘర్ జిల్లాలో ప్రమాదం

గ్యాస్ సిలిండర్లతో వెళ్తున్న ట్రక్కును ఢీకొట్టిన బస్సు

## ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం..

## డీకే శివకుమార్ దూరం!



అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు సీఎం వెల్లడి

నిధుల కేటాయింపుకు సంబంధించి విధానసౌధలో సమావేశం కానున్న ఎమ్మెల్యేలు

## ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్

## ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

- ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్
- 2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయిందన్న మంత్రి
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని ఆకాంక్షించిన టాన్సీ లెంగ్
- ధన్యవాదాలు తెలుపుతూ.. సింగపూర్ భాగస్వామ్యం విలువైందన్న చంద్రబాబు




అమరావతి: సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంపై 'ఎక్స్' (ట్విట్టర్) హ్యాండిల్ లో పోస్టు చేసిన ఆయన ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఎదురుచూస్తున్నాయని తెలిపారు. మిగతా.. 2లో





## నాగార్జున సాగర్ కు భారీగా వరద ప్రవాహం

..నిండు కుండలా జలాశయం

- శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు 2,01,743 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుత సాగర్ కు ఔట్ ఫ్లో 41,882 క్యూసెక్కులు
- ప్రస్తుత సాగర్ నీటి మట్టం 586.60 అడుగులు

## ఒక్కో బిడ్డకు యేటా రూ. 43వేలు

### జనాభా పెంచేందుకు చైనా కొత్త పథకం..

కొన్నేళ్లుగా బాగా తగ్గిపోతున్న చైనా జనాభా



- జనాభాను పెంచడానికి డ్రాగన్ కంట్రీ కొత్త పథకానికి శ్రీకారం
- పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు యేటా రూ. 43వేలు



## శ్రీవారికి కానుకగా 2.5 కిలోల బంగారు శంకు చక్రాలు

- చెన్నైకి చెందిన సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ స్వామివారికి ఖరీదైన కానుక
- సుమారు రూ. 2.4 కోట్ల విలువైన బంగారు శంకు చక్రాలు సమర్పణ
- రంగనాయకుల మండపలో అదనపు ఈఓకు అందజేసిన కంపెనీ ప్రతినిధులు

## ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు..

### అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్



ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో హోంమంత్రి ప్రసంగం

తనకు అడ్డుపడుతున్న ప్రతిపక్ష సభ్యులకు కౌంటర్ ఇచ్చిన షా

పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అంటూ ప్రశ్న

ఆపరేషన్ మహదేవ్ వివరాలను పార్లమెంట్ లో వెల్లడించిన హోంమంత్రి

## ఆ 22 మంది చిన్నారుల బాధ్యత స్వీకరించిన రాహుల్ గాంధీ

ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు



తల్లిదండ్రులు, కుటుంబాలను కోల్పోయిన చిన్నారులు

ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటించిన రాహుల్ గాంధీ

## ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు..
# అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్



ఢిల్లీ: జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమ య్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు. పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

# 'దైనిక్ జాగరణ్'కు వ్యాసం రాసిన సోనియాగాంధీ



మొదటి పేజీ తరువాయి

'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ ఇజ్రాయెల్ చర్యలను 'బార్బరిక్' (అనాగరికం), 'జెనోసైడ్' (మారణహోమం)గా అభివర్ణించారు. గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విధించిన సైనిక నిర్బంధం, ఔషధాలు, ఆహారం, ఇంధన సరఫరాను క్రూరంగా నిరోధించడం 'మానవత్వానికి వ్యతిరేకమైన నేరం' అని ఆమె ఆరోపించారు. గాజా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం 'రాజ్యాంగ విలువలకు ద్రోహం' అని ఆమె తీవ్రంగా విమర్శించారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడులు, ఇజ్రాయెలీ బందీలపై కొనసాగిస్తున్న చర్యలను తాను ఏమీ సమర్థించబోనని సోనియా స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజా పౌరులపై చేపట్టిన ప్రతీకార చర్యలు 'అత్యంత దారుణమైనవి, నేరపూరితమైనవి' అని ఆమె ఆరోపించారు. గత రెండేళ్లలో గాజాలో 55,000 మంది పౌరులు, అందులో 17,000 మంది పిల్లలు మరణించారని, చాలా వరకు నివాస భవనాలు ధ్వంసమయ్యాయని, గాజా సామాజిక వ్యవస్థ పూర్తిగా శిథిలమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

భారతదేశ చారిత్రక వైఖరి

1974లో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాలస్తీన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పీఎల్‌వో)ను పాలస్తీనియన్ ప్రజల ఏకైక చట్టబద్ధమైన ప్రతినిధిగా గుర్తించిన మొదటి అరబ్ యేతర దేశంగా భారత్ నిలిచిందని సోనియా గుర్తు చేశారు. 1988లో పాలస్తీన్ దేశాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశాలలో భారతదేశం ఒకటని ఆమె పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు మరోసారి భారతదేశం నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నాయని, మోదీ 'స్పష్టంగా, ధైర్యంగా, సూటిగా' మాట్లాడాలని సోనియా కోరారు.

# ఒక్కో బిడ్డకు యేటా రూ. 43వేలు
## జనాభా పెంచేందుకు చైనా కొత్త పథకం..

చైనా: కొన్నేళ్లుగా బాగా తగ్గిపోతున్న దేశ జనాభాను పెంచడానికి డ్రాగన్ కంట్రీ చైనా కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డుకు యేటా 3600 యువాన్ (సుమారు రూ. 43వేలు) నగదు బదిలీ చేసేందుకు ప్రణాళికలు రచించింది. పిల్లలకు మూడేళ్ల వయసు వచ్చే వరకు ఈ పథకాన్ని వర్తింపచేయనున్నట్టు చైనా ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు చైనా మంత్రివర్గం పరిశీలిస్తుందని ప్రభుత్వ మీడియా సంస్థ సీసీటీవీ కథనం పేర్కొంది. పిల్లల పెంపకంలో భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్టు తెలిపింది. గతేడాది చైనాలో 90 లక్షల 54 వేల మంది జన్మించారు. ఈ సంఖ్య 2016లో జననాల్లో కేవలం సగం మాత్రమే. చైనా ప్రభుత్వం 30 ఏళ్ల పాటు ఒకరే సంతానం ఉండాలన్న విధానాన్ని అమలు చేసి 2016లో రద్దు చేసింది. చాలా మంది పెళ్లి చేసుకోవడం లేదని, పిల్లలను కనేందుకు కూడా ఆసక్తి చూపడం లేదని, పెరుగుతున్న ఆర్థిక భారమే ఇందుకు కారణమని చైనా ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా కొత్త పథకాన్ని తీసుకొచ్చే యోచనలో ఉంది.

# ఆహ్వానం లేకుండా పాక్‌కు వెళ్లింది ఎవరు?

మొదటి పేజి తరువాయి




గంట వ్యవధిలో మరో 25 మందిని చంపేశారు. శుభం భార్య ఐశన్య ఓ మాట చెప్పింది.. నా కళ్ల ముందే నా ప్రపంచం చీకటి అయ్యింది. ఘటన సమయంలో అక్కడ ఒక్క భద్రతా సిబ్బంది లేరు. ఈ దేశం, ఈ ప్రభుత్వం మమ్మల్ని.. మా భద్రతను గాలికి వదిలేసింది అని. ఆమె అడిగిందే నేనూ అడుగుతున్నా..

ప్రతీరోజు 1,000 నుంచి 1,500 మంది పర్యటించే ఆ ప్రాంతంలో ఒక్క సైనికుడు కూడా కాపలాగా ఎందుకు లేడు?. వాళ్లు ప్రభుత్వాన్ని నమ్మి అక్కడికి వెళ్తే.. ఈ ప్రభుత్వం దేవుడ్ని మీద భారం వేసి వాళ్లను అలా వదిలేసిందా?. ఉగ్రదాడికి రక్షణమంత్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యత వహించారా? రాజీనామా చేశారా?. అసలు పౌరుల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?. ప్రధానిదా?, హోం మంత్రిదా?, రక్షణ మంత్రిదా? ఎవరిది?. సెక్యూరిటీ మాట అటుంచి కనీసం ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు?. ఇది నిఘా సంస్థ వైఫల్యం కాదా?.. అంటూ ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఆర్మీనో, కేంద్రమో ఈ నిర్ణయం తీసుకోలేదు. అసలు సీజ్ ఫైర్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎలా చేస్తారు?. పాక్ భారత్ కాల్పుల విరమణ ఒప్పందం అసలు ఎలా జరిగింది?. దీనికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాల్సిందే అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఇటు రాజ్యసభలోనూ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకేంద్రంపై విరుచుకుపడ్డారు. "పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచం మొత్తం చూసింది. తమ తండ్రి తమ కళ్ల ముందే చనిపోవడం చిన్న పిల్లలు చూశారు. అసలు పర్యాటక ప్రాంతంలోకి టెర్రరిస్టులు ఎలా వచ్చారు?. పహల్గాం ఉగ్రదాడి ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే. దాడి జరగకుండా కేంద్రం ఎందుకు ఆపలేకపోయింది?. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి బాధ్యులెవరు?. .. పహల్గాం ఘటనలో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారు. పాకిస్తాన్‌కు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ. ఆ పార్టీకి చాలా చరిత్ర ఉంది. మేం ఎప్పుడూ పాక్‌కు సపోర్ట్ చేయలేదు. ఆహ్వానించకుండా పాక్‌కు వెళ్లడం సిగ్గుచేటు. మాపై నిందలు వేస్తూ.. పాక్ నేతలను కౌగిలించుకుంటారు. మీరు తప్పు చేసి మాపై అసత్య ప్రచారాలు చేస్తారా?. ఇదేనా మీ దేశ భక్తి. కాంగ్రెస్‌ను నిందిస్తూ ఎంత కాలం బతుకాలనుకుంటున్నారు?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువ అయ్యాయా? పహల్గాం ఘటన తర్వాత జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రధాని ఎందుకు లేరు?. బీహార్ ఎన్నికల ప్రచారంలో ఎలా పాల్గొన్నారు?. ప్రధానికి దేశ భద్రత కంటే ఎన్నికల ర్యాలీలే ఎక్కువయ్యాయా?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువయ్యాయా?" అని ఖర్గే ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్-భారత్ కాల్పుల విరమణను భారత విదేశాంగ శాఖ మంత్రో, ప్రధానినో, లేకుంటే రక్షణ మంత్రినో ప్రకటించలేదు. ఎక్కడో వాషింగ్టన్ నుంచి ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విమరణ తన విజయమేనని ట్రంప్ ఇప్పటిదాకా 29సార్లు ప్రకటించుకున్నారు. ఈ నా ప్రసంగం ముగిసేలోపు ఆయన మరోసారి ప్రకటించుకుంటే 30వ సారి అవుతుంది. అయినా ఆ నిజాన్ని కేంద్రం ఎందుకు ఒప్పుకోవడం లేదు అని ఖర్గే ఎద్దేవా చేశారు.

## ఆ 22 మంది చిన్నారుల బాధ్యత
# స్వీకరించిన రాహుల్ గాంధీ

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద మనసు చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతల కారణంగా అనాథలుగా మారిన 22 మంది చిన్నారుల ఆలన పాలన స్వీకరించేందుకు రాహుల్ గాంధీ ముందుకొచ్చారు. ఈ 22 మంది చిన్నారులు జమ్ము కశ్మీర్ లోని పూంఛ్ జిల్లాకు చెందినవారు. రాహుల్ గాంధీ ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా, పూంఛ్ ప్రాంతంలో తల్లిదండ్రులను, కుటుంబాలను కోల్పోయిన చిన్నారుల జాబితాను తనకు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, జమ్ము కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ హమీద్ 22 మంది చిన్నారులతో కూడిన జాబితాను రూపొందించి రాహుల్ గాంధీకి అందజేశారు. ఇక ఆ చిన్నారుల బాధ్యతను రాహుల్ గాంధీయే చూసుకుంటారని, వారికి గ్రాడ్యుయేషన్ వరకు విద్య, వైద్యం, ఇతర ఖర్చులన్నీ రాహుల్ భరిస్తారని హమీద్ వివరించారు. త్వరలోనే ఈ చిన్నారులకు తొలి విడత సాయం అందజేస్తామని చెప్పారు.

## ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం..
# డీకే శివకుమార్ దూరం!

కర్ణాటక: కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల ప్రకటించారు. ఆ నిధుల కేటాయింపునకు సంబంధించి సిద్ధరామయ్య విధానసౌధలో సమావేశం కానున్నారు. కీలక సమావేశానికి డీకే శివకుమార్ దూరంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని కొంతమంది కాంగ్రెస్ నాయకులు చెబుతుండగా, ఇదేం కొత్త కాదని అధికార వర్గాలు తెలిపాయి. గతంలోను తన పదవీ కాలంలో పలు సమావేశాలకు ఆయన దూరంగా ఉన్నారని చెబుతున్నారు. డీకే శివకుమార్ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారని, అందుకే ఆయన సమావేశానికి హాజరుకాలేకపోతున్నారని మరికొందరు అంటున్నారు. సాధారణంగా ఇలాంటి సమావేశాలు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయాల్లో జరుగుతాయి. ఈసారి విధానసౌధలో ముఖ్యమంత్రి ఛాంబర్‌లో నిర్వహిస్తున్నారు. డీకే శివకుమార్‌ను దూరం పెట్టడానికే విధానసౌధలో ఈ సమావేశం జరుగుతోందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

## బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష

హైదరాబాద్: బీసీ బిల్లు సాధన కోసం 72 గంటలు దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేయనున్నట్టు ఆమె తెలిపారు. ఈ రోజు హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్టు చెప్పారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో తలపెట్టిన ధర్నాను కేవలం బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న డ్రామాగా ఆమె పేర్కొన్నారు. అటు, బీజేపీ నేతలు బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో తప్పించుకుని తిరుగుతున్నారని కవిత దుయ్యబట్టారు.

## కన్వర్ యాత్రికులతో వెళ్తున్న బస్సుకు
# ప్రమాదం.. 18 మంది మృతి!

ఝార్ఖండ్‌లోని దేవఘర్ జిల్లాలో ఈ తెల్లవారుజామున దాదాపు 4:30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వర్ యాత్రికులతో వెళ్తున్న బస్సు.. గ్యాస్ సిలిండర్లతో వెళ్తున్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 18 మంది యాత్రికులు మరణించినట్టు బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబే తెలిపారు. అయితే, పోలీసులు మాత్రం 9 మంది మరణించారని, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. ఈ విషాద ఘటన మోహన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమునియా ఫారెస్ట్ సమీపంలో జరిగింది. ఈ ఘటనపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే ఎక్స్‌లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "నా లోక్‌సభ నియోజకవర్గం దేవఘర్‌లో కన్వర్ యాత్ర సందర్భంగా జరిగిన బస్సు-ట్రక్కు ప్రమాదంలో 18 మంది భక్తులు మరణించారు. బాబా బైద్యనాథ్ జీ వారి కుటుంబాలకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. మృతుల సంఖ్యపై భిన్నమైన గణాంకాలు ఉన్నప్పటికీ, ఈ ప్రమాదం తీవ్ర విషాదకరమని స్పష్టమవుతోంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక కార్యక్రమాలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో మోహన్‌పూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. మరింత మెరుగైన చికిత్స కోసం తీవ్రంగా గాయపడిన వారిని దేవఘర్ సదర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## నాగార్జున సాగర్ కు భారీగా వరద ప్రవాహం
# ..నిండు కుండలా జలాశయం

శ్రీశైలం: ఈ ఏడాది కృష్ణానదీ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసిన భారీ వర్షాలకు ముందస్తుగానే జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. ఆల్మట్టి నుంచి శ్రీశైలం వరకు జలాశయాలు గత వారంలోనే గరిష్ఠ స్థాయి మట్టాలకు చేరాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి అదనంగా వచ్చే వరదనంతా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 1,98,920 క్యూసెక్కుల మేర వరద పెరగడంతో నిన్న నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి 1,08,260 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 66,896 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌కు 2,01,743 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం సాగర్ ఔట్ ఫ్లో 41,882 క్యూసెక్కులుగా నమోదైంది. ఈరోజు ఉదయం గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తుండటంతో ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రకటన విడుదల చేశారు. ప్రజలు నదిలోకి వెళ్లవద్దని సూచించారు. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 586.60 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.4 టీఎంసీలకు చేరుకోవడంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్‌కు భారీ వరద కొనసాగుతోంది.

## శ్రీవారికి కానుకగా 2.5 కిలోల
# బంగారు శంకు చక్రాలు

తిరుపతి: తిరుమల శ్రీవారికి ఓ సంస్థ ఖరీదైన కానుకలు సమర్పించింది. చెన్నైకి చెందిన సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ బంగారు శంకు చక్రాలను అందించింది. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపలో కంపెనీ ప్రతినిధులు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి వీటిని అందజేశారు. శంకు చక్రాల విలువ సుమారు రూ. 2.4 కోట్లు ఉంటుందని అంచనా. అనంతరం ఏఈఓ వెంకయ్య చౌదరి దాతల్ని శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారికి చెన్నై భక్తులు అందించిన బంగారు శంఖం, చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2.5 కిలోల బంగారంతో తయారుచేసిన ఈ ఆభరణాలను ఆలయంలో స్వామివారికి అలంకరించనున్నారు.

## హిమాచల్ ప్రదేశ్ ను ముంచెత్తిన వరదలు..
# మండి జిల్లాలో బీభత్సం..

హిమాచల్ ప్రదేశ్: హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజామున మండి జిల్లాలో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాలోని పలు ప్రాంతాలను వరద ముంచెత్తింది. రోడ్లు ధ్వంసమయ్యాయి, వాహనాలు కొట్టుకుపోయాయి. వరద తగ్గిన తర్వాత బురదలో కూరుకుపోయాయి. వర్ష బీభత్సానికి సంబంధించి స్థానికులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయగా.. అవి వైరల్ గా మారాయి. వరదల కారణంగా జిల్లాలోని పలు రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని నివాసాలను వరద ముంచెత్తింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో ముగ్గురు మరణించారని అధికారులు తెలిపారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని వివరించారు. మండి జిల్లా కేంద్రంలోని జైల్ రోడ్, జోనల్ హాస్పిటల్ రోడ్, సైంజ్ రీజియన్ తదితర ప్రాంతాల్లో వరదల ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్, మండి డిప్యూటీ కమిషనర్ తదితరులు పర్యటించారు. కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో, శిథిలాల తొలగింపులో రెస్క్యూ సిబ్బంది 24 గంటలూ నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. కాగా, వర్షాలకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడడంతో పఠాన్ కోట్ - మండి జాతీయ రహదారి, కిరాత్పూర్ - మనాలి నాలుగు లేన్ల రహదారి, చండీగఢ్ - మనాలి హైవేలు మూతపడ్డాయి. కొండచరియలను తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: మంత్రి పొన్నం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉందని వివరించారు. పలువురు నేతలు జూబ్లీహిల్స్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారే పోటీ చేస్తారని తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిపై సర్వే జరుగుతోందని వెల్లడించారు. అభ్యర్థులు ఎవరున్నా.. అందరూ కలిసి పనిచేస్తారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్




కార్యకలాపాల విస్తరణకు ఎదురుచూస్తున్నాయని తెలిపారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పనిచేశామని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు.

అయితే, 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్సీ లెంగ్ తన పోస్టులో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పనిచేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పనిచేస్తామని టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది: సీఎం చంద్రబాబు

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్సీ లెంగ్ కు 'ఎక్స్' వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పనిచేయడానికి టాన్సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైందని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో ఆకాంక్షించారు.

# చైనాలో భారీ వర్షాలు, వరదల బీభత్సం .. 34 మంది మృతి

చైనా: చైనాలో భారీ వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. చైనా రాజధాని బీజింగ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ భారీ వర్షాలు, వరదల కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారని సమాచారం. దాదాపు 80 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వరదల కారణంగా మియున్ జిల్లా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు మృతి చెందారు. హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో పలువురి ఆచూకీ గల్లంతైంది. లువాన్ పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడటంతో కొంతమంది ప్రజలు అక్కడ చిక్కుకుపోయారు. జనావాసాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నదుల్లో వరద ఉధృతి అధికంగా ఉండటంతో దిగువ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకటిమయంగా మారింది. ఈ భారీ వర్షాలు, వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని చైనా ప్రధాన మంత్రి లి క్వియాంగ్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మంత్రి లోకేశ్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

అమరావతి: ఏపీలో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, %ఖూ ×అఎ%. ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా.. టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి లోకేశ్ అన్నారు.

## త్వరలోనే యాప్... తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: జగన్ వార్నింగ్

అమరావతి: తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు. జగన్ మాట్లాడుతూ, "త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్ ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు.

# విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగండి

-సార్వత్రిక మానవ విలువలపై

గీతంలో స్ఫూర్తిదాయక ప్రసంగం..గౌతమ్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం విద్యార్థులు విలువలకు పెద్దపీట వేసి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సీఐఐ తెలంగాణ ఉపాధ్యక్షుడు, రీ-సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎం. గౌతమ్ రెడ్డి హితబోధ చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను



ఉద్దేశించిన మంగళవారం ఆయన సార్వత్రిక మానవ విలువలపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. మానవ విలువల యొక్క నాలుగు ప్రధాన స్తంభాలు-నైతిక, సామాజిక, వ్యక్తిగత, ఆధ్యాత్మికలతో కూడిన బాధ్యతాయుతమైన, దయగల వ్యక్తులను నిర్మించడం యొక్క ప్రాముఖ్యతను గౌతమ్ వివరించారు. నిజాయితీ, సమగ్రత, న్యాయబద్ధత, జవాబుదారీతనం వంటి నైతిక విలువలు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని చెప్పారు. గౌరవం, సానుభూతి, సహకారం, సహనం వంటి సామాజిక విలువలు సామరస్యపూర్వక జీవనానికి అవసరమన్నారు. వ్యక్తిగత వృద్ధి, ఆత్మగౌరవం, ఆశయం, పట్టుదల వంటి వ్యక్తిగత విలువలను ఆచరించాలని సూచించారు. కరుణ, క్షమ, వినయం, మానవత్వం, సానుభూతి వంటి మతంతో సంబంధంలేని ఆధ్యాత్మిక విలువలు వినయాన్ని పెంపొందిస్తాయని గౌతమ్ రెడ్డి చెప్పారు. స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్డీజీలు) మద్దతు ఇవ్వాలని గీతం బీటెక్ విద్యార్థులకు గౌతమ్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, మనకు అందుబాటులో ఉన్న వనరులను అవసరమైన మేరకు ధర్మబద్ధంగా, భవిష్యత్తు తరాలను కూడా దృష్టిలో పెట్టుకుని వినియోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆహారాన్ని అవసరమైన మేరకు తృప్తిగా భుజించాలని, ఎట్టి పరిస్థితులలోనూ వృధా చేయకూడదన్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని ఆయన కోరారు. బీటెక్ విద్యార్థులు గీతంలో గడిపే నాలుగేళ్లు పరివర్తన కలిగించే కాలం అవుతుందని, వ్యక్తిగత సంతృప్తిని సాధించడానికి, సమాజానికి సానుకూలంగా దోహదపడటానికి ఈ విలువలకు అనుగుణంగా జీవించాలని గౌతమ్ రెడ్డి సూచించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి అతిథిని సత్కరించి, స్వాగతించగా, ఈ కార్యక్రమాన్ని బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి. త్రినాథరావు సమన్వయం చేశారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్ లకు సంబంధించిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. పఠాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంచూరయ్యాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ పథకం ద్వారా ఉత్తమ పాఠశాలగా ఎంపీక అయిన శుభ సందర్భంగా

-ప్రధాన్ వర్చువల్ మోడ్ లో జాతికి అంకితం..మంత్రి ధర్మేంద్ర



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకం ద్వారా ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. దేశ వ్యాప్తంగా పిఎం శ్రీ ద్వారా ఎంపికైన పాఠశాలలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వర్చువల్ మోడ్ లో జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలగా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. తెల్లాపూర్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన మండల విద్య అధికారి పీపీ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ బుచ్చిరెడ్డి, రాగం దేవేందర్ యాదవ్, హెడ్ మాస్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలంపేట్ నుండి సుల్తాన్ పూర్ కు బీటి రోడ్డు పనులు ప్రారంభం

పూజ కార్యక్రమం చేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



లోకల్ గైడ్ /దౌల్తాబాద్: నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి బాలంపేట్ నుండి సుల్తాన్ పూర్ వరకు 3 కిలోమీటర్ల మేర డబల్ బీటి రోడ్డును నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజ కార్యక్రమం చేసి ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలే లక్ష్యంగా ఈ రోజు బాలంపేట్ నుండి సుల్తాన్ పూర్ గ్రామం వరకు డబుల్ నూతన బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం ప్రజలకు శుభసూచికం అని అలాగే సుల్తాన్ పూర్ గ్రామం నుండి నాగసారం వరకు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆగమేఘాలపైన ప్రారంభించి పూర్తి చేయకుండా కాంక్రీట్ వేసి మధ్యలో వదిలేయడం వల్ల వాహన దారులకు ప్రజల ప్రయాణానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు కావున దయచేసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కోడంగల్ కాడ అధికారి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న రోడ్డును కూడా పూర్తి చేయాలని సుల్తాన్పూర్ గ్రామ ప్రజల వినతి. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్ రావు,బాలపొల్ల పెద్ద కిష్టప్ప, సిపిఎం బసప్ప,బాలపొల్ల బసప్ప,ఈ సాబయ్య గౌడ్, బోక్కి అనిల్,గ్రామ యూత్ అధ్యక్షుడు జీపీ రాజు,యూత్ ఉపాధ్యక్షుడు బోయిని జయప్రదాద్,బాలపొల్ల బాలు, బాలపొల్ల నర్సిములు,ఎరవిల్ల లక్ష్మప్ప,కోట్ల చంద్రప్ప గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా ఎదగాలి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాటేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమా ను కూడా వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుల కష్టాలు తీర్చడానికి భూ భారతి తీసుకువచ్చని ఆయన అన్నారు.మన వికారాబాద్ జిల్లాలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని, ఆయిల్ ఫాం పంటకు అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. వరి పంటకు అవసరమైన ఒక్క ఎకరం నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ ఫాం తోటలను సాగు చేయవచ్చుని, నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు 50 వేల 918 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫాం మొక్కలను ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని ఆయన అన్నారు. దొంగల భయం, కోతుల బెడద, చీడపీడలు బాధ ఉండదని ఆయన అన్నారు. ఆయిల్ ఫాంగెలలను ఫ్యాక్టరీ వాళ్ళే డైరెక్ట్ గా కొనుగోలు చేస్తారు కాబట్టి మార్కెటింగ్ ఇబ్బందులు కూడా ఉండవని సభాపతి తెలిపారు.మన దేశం ఏడాదికి లక్ష కోట్ల విలువైన ఆయిల్ ఫాం ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుందనికాబట్టి మన దగ్గర ఎప్పటికీ డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు.ఆయిల్ ఫాం తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని , ఆయిల్ ఫాం తోటల సాగుకు ఆసక్తి ఉన్న రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని సభాపతి అన్నారు.గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని,ప్రాణహిత- చేవెళ్ల మరియు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులకు నిధులు ఇవ్వలేదని అన్నారు.ప్రాణహిత చేవెళ్ల పథకం ద్వారా వచ్చే అయిదేళ్ళలో మన ప్రాంతానికి సాగు నీరు తెస్తానని సభాపతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ హష్మీన్ భాష,డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ ,జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర,తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారిగా 18 సంవత్సరాల తర్వాత జూలై నెలలోనే సాగునీటి విడుదల.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం.

రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాము. పూడిక తీస్తాం.

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు .మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ





సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్



నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని



అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని
## నాగర్కర్నూల్ ఎమ్మెల్యే . కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో ని 15 వా వార్డ్ కి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పథక లబ్ధిదారులకు పత్రాలను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే ప్రదానంగా పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకు పేద ప్రజలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమండల్ అధ్యక్షులు,నాయకులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 31 శుక్రవారం స్పాట్ కౌన్సెలింగ్

### డి సి ఓ, ప్రిన్సిపాల్ సాయిలత



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్:2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరానికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునుగురుకుల కళాశాలలలో పరిమిత ఖాళీలను భర్తీ చేయుటకు గ్రూపుల లో స్పాట్ కౌన్సిలింగ్ 31-07-2025 (గురువారం) న సంబంధిత కళాశాలల వద్ద నిర్వహించబడును .ఎంపిక ప్రమాణాలు:విద్యార్థి మార్చి-2025లో నుండి(తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమం) ఒకేసారి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.మార్కులు సమానంగా ఉన్న సందర్భంలో:ఎంపీసీ గ్రూప్: గణితం (మాథమాటిక్స్) సైన్స్ (సైన్స్) సబ్జెక్టుల మార్కులు ఆధారంగా ఎంపిక.బైపీసీ గ్రూప్: సైన్స్ గణితం మార్కులు ఆధారంగా ఎంపిక.ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ కళాశాలకు అయినా దరఖాస్తు చేసుకోవచ్చు.జాతి, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు (మీ సేవ నుండి జారీ అయినవి 2024) తప్పనిసరిగా సమర్పించాలి. ఆదాయ పరిమితి:పట్టణ ప్రాంతం: ?2,00,000 లోపుగ్రామీణ ప్రాంతం: ?1,50,000 లోపు తప్పనిసరిగా తీసుకురావాల్సినవి:అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లుమూడు జిరాక్స్ సెట్‌లుమూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు కౌన్సిలింగ్ వివరాలు:రిజిస్ట్రేషన్ సమయం: ఉదయం 9:00 నుండి 1:00 గంటల లోపు మాత్రమే (తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు)కౌన్సిలింగ్ ప్రారంభం: మధ్యాహ్నం 2:00 గంటల నుండి ఎంపిక విధానం: మెరిట్ మరియు రిజర్వేషన్ ఆధారంగా సంబంధిత కళాశాలలో ఖాళీల భర్తీవివరాలకు మీ సమీపంలోని గురుకుల కళాశాల పిన్సిపాల్‌ను సంప్రదించవచ్చు.

## అంటువ్యాధులు నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి

నాగర్ కర్నూల్ జిల్లా **(లోకల్ గైడ్):** మంగళవారం నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్ లక్ష్మి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అంటువ్యాధుల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారికి మరియు పర్యవేక్షణ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను, ఈ సీజన్లో ఏ సమస్యలతో వస్తున్నారని అడిగారు. తదనంతరం హాజరు పట్టికను, గర్భవతుల పరీక్షల, మందుల నిలువ, ల్యాబ్లో నిర్వహించే పరీక్షల రికార్డులను తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు. మందుల నిల్వ గదిని మరియు ల్యాబ్ ను తనిఖీ చేశారు. గ్రామాలలో క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పాఠశాలల్లో, స్వయం సహాయక బృందాల సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారికి సూచించారు. జ్వరం కేసులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ సహకారంతో దోమల పెరుగుదలను అరికట్టాలని, గ్రామాలలో నీరు నిలవకుండా చేయాలని, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం డ్రై డే(పొడి దినం) నిర్వహించాలని, గ్రామాలలో ఇతర శాఖల సహకారం తీసుకోవాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డిపిఓ రేనయ్య, ఎం పి హెచ్ ఇ ఓ రాజేష్, హెడ్ నర్స్ ఎల్సి దాయా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టులో లగచేర్ల రైతులకు ఊరటా



లోకల్ గైడ్ /కొడంగల్:కాంగ్రెస్ ప్రభుత్వం లగచేర్ల రైతుల మీద మరియు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారిపై పెట్టిన కేసుల్లో ఊరట లభించింది.లిలగచర్ల ఫార్మా భూ సేకరణ విషయంలో అరెస్ట్ అయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు రైతులందరికీ నాంపల్లి ప్రత్యేక పిడిపిపి న్యాయస్థానం కోర్టు హాజరు నుండి మినహాయింపు ఇచ్చింది.న్యాయవాది జక్కుల లక్ష్మణ్ వాదనలు వినిపిస్తూ పొలాలకు వెళ్ళాల్సిన రైతులు కోర్టుకి వస్తున్నారని వారు దినసరి పనుల నిమిత్తం హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని వాదనలు వినిపించగా జడ్జి పట్నం నరేందర్ రెడ్డితో పాటు రైతులందరికీ హాజరు నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.కోర్టు నుండి సమన్లు వచ్చిన తరవాత రావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పెన్షన్ దారులను ఇబ్బంది పెడితే పుట్టగతులుండవ్..!



**వికలాంగుల జీవితాలతో చెలగాటమా? వారి ఉసురు ఊరికే పోదు!**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో పెంచే పెన్షన్ ఊసే లేదు, కొత్త పెన్షన్లకు దిక్కే లేదు!**

**మూడు నెలల పెన్షన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి**

**ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఒకటో తారీకు 4 వేల పెన్షన్ ఇస్తుంది**

**బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే తెలంగాణకు శ్రీరామరక్ష**

**- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**

( లోకల్ గైడ్ కొందుర్గు )తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజాపాలనలో ప్రజల బాధలు అన్నీ ఇన్ని కావని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఈరోజు శ్రీరంగాపూర్ గ్రామంలో వృద్దులు, వితంతువులతో కలిసి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పెన్షన్లను చేయూతగా మార్చి వృద్దులు, వితంతువులకు 2000 రూపాయలుగా ఉన్న పెన్షన్ ?4000 చేస్తామని, వికలాంగులకు ఇస్తున్న 4000 రూపాయలు 6000 రూపాయలు చేస్తామని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని అటకెక్కించిందని అన్నారు. అది పోగా నెల నెల ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులు మూడు నెలలుగా ఇవ్వకుండా పెన్షన్ డబ్బులపై ఆధారపడి జీవిస్తున్న వృద్దులు, వితంతువులు, వికలాంగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. అర్హులకు కొత్త పెన్షన్లు ఇవ్వకుండా, ఉన్న పెన్షన్ దారులకు డబ్బులు సకాలంలో ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పెన్షన్ దారుల ఉసురు ఊరికే పోదని అన్నారు. పెన్షన్ దారులు అనుకుంటే ఏ ప్రభుత్వమైనా దిగిపోక తప్పదని అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి అసరా పెన్షన్ దారుల తడాఖా చూపించాలని సూచించారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తారీకు నాడు పెన్షన్ దారుడి ఇంటికే వెళ్లి వృద్దులు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 ఇవ్వడం బిజెపి భాగస్వామ్య ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు వస్తే తప్ప అన్ని సమస్యలకు పరిష్కారం దొరకదని అన్నారు

# ప్రపంచ స్థాయి నైపుణ్యంతో రాణించేలా, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) ల్లో చేరండి, అదనపు కలెక్టర్ దేవ సహాయం

### నమోదుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు



నాగర్ కర్నూల్ జిల్లా**(లోకల్ గైడ్):**నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, మన్ననూర్ లో ఉన్న ఐటీఐ,(ఏ.టీ.సీ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల కోసం మంగళవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ పోస్టర్లను విడుదల చేశారు.నాగర్ కర్నూలు జిల్లాలోని యువతను ఆ కోర్సులలో చేరమని ఆయన కోరారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ..... అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు, కల్వకుర్తి పట్టణంలోని ఐటీఐలలో 2025-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో



ఐటీఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్లలుగా మారిపోయాయని, అత్యాధునిక మౌలిక వసతులు, ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీస్ సహకారం మరియు ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో తెలంగాణ యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లకు మంచి నైపుణ్య శిక్షణకు యువత నమోదు కావాలని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న రెండు ఐటీఐలలో ఒక్కో ఐటీఐల్లో కల్వకుర్తి లో 172 సీట్లు, మన్ననూర్ లో 172 సీట్ల ఏటీసీ కోర్సులకు దరఖాస్తులు ఆన్లైన్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా ఐటిఐ కోర్సులకు కల్వకుర్తి ఐటిఐలో 80 సీట్లు, మన్ననూరు ఐటీఐ లో 112 సీట్లు ఖాళీలుగా ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు తమ నైపుణ్యాలు, నాణ్యతలను పెంపొందించుకునేందుకు ఇదొక మంచి గొప్ప సదవకాశమని,10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ అర్హులన్నారు.ఏటీసీలు, ఐటీఐల్లో ఇవి కోర్సులుఏటీసీల్లో ప్రధానంగా తొలి దశలో 6 కోర్సులు నిర్వహిస్తున్నారు. వీటిలో ఇంజినీరింగ్, డిజైన్ టెక్నీషియన్ ఏడాది కోర్సు (20 సీట్లు), మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమిషన్ ఏడాది కోర్సు (40 సీట్లు), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ఏడాది కోర్సు (40 సీట్లు), వర్చువల్ వెరిఫైర్ డిజైన్ (ఎఫ్ఎం) రెండేళ్ల కోర్సు (24 సీట్లు), మెకానిక్, ఎలక్ట్రిక్ వెహికిల్ రెండేళ్ల కోర్సు (24 సీట్లు), సీఎన్సీ మెకానికల్,(24),సీట్లు) అందిస్తున్నారు. వీటితోపాటు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, డీజిల్ మెకానిక్, టర్నర్, కంప్యూటర్, కోపా (కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అనలిస్ట్) మెషినిస్ట్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, డ్రాఫ్ట్మన్ సివిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్ డ్రాఫ్ట్మన్, మెకానిక్, వెల్డర్, హెల్త్ అండ్ సానిటరీ ఇన్స్పెక్టర్, కట్టింగ్, డ్రెస్ మేకింగ్ కోర్సులు కూడా అందిస్తు న్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు రెండో దశ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా ఈ నెల 31 వరకు గడువు ఉందని, సెప్టెంబరు నుంచి క్లాస్ లు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు.అడ్మిషన్ల నమోదు కోసం వెబ్‌సైట్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ మరియు ఇతర వివరాలను తెలుసుకోవచ్చునని అదనపు కలెక్టర్ దేవ సహాయం ఈ సందర్భంగా జిల్లాలోని యువతి, యువకులకు సూచించారు.నమోదు ప్రక్రియను చేపట్టేందుకు జిల్లాలో కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీ- జి.ఏ.టీ.ఈ వైస్ చైర్మన్, చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కన్వీనర్ మన్ననూర్ ఐటీఐ ప్రిన్సిపల్ యస్ పి లక్ష్మన్ స్వామి, మెంబర్, ఐటీఐ కల్వకుర్తి ప్రిన్సిపల్ జి.జయమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి, మెంబర్ బి.రాఘవేంద్ర సింగ్, జిల్లా కార్మిక శాఖ అధికారి జె.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గరుడ పంచమి వేడుకలలో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో వేడుకలు వేడుకల్లో పాల్గొన్న

బిజెపి నాయకులుఅందె బాబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు తదితరులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ పట్టణానికి ముఖద్వారంగా ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గరుఢ పంచమి ఉత్సవాన్ని మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు. ఏకశిలా విగ్రహం లోగా ఉన్న గరుఢ, హనుమాన్ విగ్రహాలకు అభిషేకం చేసి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సత్కరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను అందరి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు బాల్‌రాజ్‌గుప్తా, వెంకటసాయిశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గరుడ పంచమిసందర్భంగా దేవాలయం లో.ప్రత్యేక పూజలు నిర్వహించాన్న నేతలు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ,బీజేపీ నేతలు అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నేతలు చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వంరఘు నాయక్, ప్రతాప్ రెడ్డి, సాయిఈశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, కుమార్ గౌడ్,రాం భూపాల్, జాంగారి రవి, మురళీమోహన్(అప్పి),రాజేందర్ రెడ్డి, రవి కుమార్,శ్రీనివాస్ యాదవ్, వాసు, పలబట్ల బలరాజ్, గజావాడ నర్సింలు, బండారి రమేష్, శంకర్, జగన్, యదయ్య, మల్లా రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కృష్ణ రెడ్డి, సందీప్ గౌడ్,రాజు మంగ అశోక్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, శేఖర్ గౌడ్ జయ ప్రకాశ్, కిషోర్ యాదవ్, దిలీప్, జగదీశ్, గంగమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..



# తాత్కాలిక సైడ్ డ్రైన్ ఏర్పాటు.

- జెసిబి సాయంతో మురుగు

నీరు,వర్షపు నీరు వెళ్లేందుకు మరమ్మతులు.

## - లోకల్ గైడ్ వార్తకు స్పందన.





లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
Page 4 - 27 Jul 2025

**రోడ్డుపై వర్షపు నీటి ప్రవాహం.**

- సైడ్ డ్రైనేజీ లేకపోవడమే ఇందుకు కారణం.
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు,స్కూల్ పిల్లలు.
- సమస్యను పరిష్కరించాలని స్థానికుల వినతి.

లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామానికి సంబంధించి,గొట్లపల్లి వెళ్లే మార్గంలో వర్షపు నీరు మొత్తం రోడ్డుపై ప్రవహిస్తుంది.వర్షాలు పడిన ప్రతిసారి రోడ్డు మీదుగా వర్షం నీరు ప్రవహించడం నిత్యమయ్యింది.దీంతో, అటు పక్క వెళ్లే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు.సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లనే వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, వర్షం పడినప్పుడల్లా వాహనదారులు, వృద్ధులు, స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా, వర్షం పడిన ప్రతిసారి వీధి రోడ్డు మొత్తం చిన్న నదిలా మారిపోతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పలువురు స్థానికులు మాట్లాడుతూ..వర్షం నీటి సమస్య పోవాలంటే,తక్షణమే ఆ మార్గం గుండా సీసీ రోడ్డు నిర్మించి,సైడ్ డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, ప్రజాప్రతినిధులను, డిమాండ్ చేశారు.

లోకల్ గైడ్/ తాండూర్: ఈనెల 27న(ఆదివారం) రోడ్డుపై వర్షపు నీటి ప్రవాహం అనే శీర్షికతో లోకల్ గైడ్ తెలంగాణ దినపత్రికలో ప్రచురించిన కథనానికి పంచాయతీ కార్యదర్శి సుశీల స్పందించి,వర్షపు నీరు, మురుగు వెళ్లడానికి తాత్కాలికంగా మోరిని నిర్మించారు.ధింతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు పలువురు మాట్లాడుతూ...వర్షం పడినప్పుడల్లా నీరు మొత్తం రోడ్డుపై ప్రవహించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాము. ప్రస్తుతం కొంతవరకు సమస్య తీరిందని అన్నారు.అదేవిధంగా మరమ్మత్తులు చేయించిన పంచాయతీ కార్యదర్శి సుశీల కు ధన్యవాదాలు తెలిపారు.

# ఈరోజు నేలకొండపల్లి ఏఎంసీ యార్డులో రేషన్ కార్డుల పంపిణీ

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



లోకల్ గైడ్ :నేలకొండపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నేడు (బుధవారం) నేలకొండపల్లి మండలం ఏఎంసీ యార్డులో మధ్యాహ్నం 03గంటలకు నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరుకానున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రేషన్ కార్డు లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్నేహం అంటే ప్రాణం
# చిన్ననాటి మిత్రుని ఇంటికి డిప్యూటీ సీఎం



లోకల్ గైడ్: ఖమ్మం: స్నేహమంటే ప్రాణమిచ్చే మనిషి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయింది. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పర్యటన క్రమంలో యాలాల మండలము జుంటుపల్లి గ్రామంలోని డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లందరినీ కొద్దిసేపు పక్కన పెట్టి చిన్ననాటి మిత్రుని కుటుంబ సభ్యులందరితో ప్రశాంతంగా గడిపారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు పేరుపేరునా ఆరా తీశారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగినప్పటికీ చిన్ననాటి బంధాన్ని గుర్తుచేసుకొని మరి ఇంటికి రావడమే కాదు ప్రజా ప్రతినిధులు అందరినీ పక్కనపెట్టి ప్రత్యేకంగా సమయం కేటాయించి యోగక్షేమాలు ఆరా తీయడం తో డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనంద భాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవీందర్ రెడ్డి ఇంట్లోని ప్రతి గదిని పరిశీలించి చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం వివరించగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పోగొట్టుకున్న 28 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

**ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2360మొబైల్ ఫోన్లను రికవరీ**

**వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ లాం ఆర్డర్**



లోకల్ గైడ్: ఖమ్మం: పోగొట్టుకున్న28 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లాంఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 28 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7121 పోగొట్టుకున్నట్లు పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2360 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని




అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తు_ందన్నారు.సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుందాం...

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

## పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మోడీ ప్రభుత్వం..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..







( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఈరోజు షాద్ నగర్ పట్టణంలో అధ్యక్షులు హరి భూషణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,మల్లెలం మురళి,ఇసునాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,బోయ కుర్మయ్య,శ్రీనివాస్ చారి,సుధాకర్ అప్ప తదితరులు పాల్గొని,నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు.11 కోట్ల సభ్యత్వం కలిగిన పార్టీ లో షాద్ నగర్ పట్టణం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ ఒక్కరూ గర్వ పడాల్సిన అంశం అని అన్నారు.మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ లక్ష్యం తో పనిచేస్తూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించారు అని అన్నారు .ఆటవికముగా ఉన్న త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచారని, అదేవిదంగా కోట్లది ప్రజల ఆకాంక్ష అయోధ్యలో రామ మందిర నిర్మాణం లాంటి చెట్టం చేసి దేశ భద్రతకు ఉన్న ముప్పును కాపాడారని అన్నారు.ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుక వెళ్ళాలని అన్నారు .అదేవిదంగా పదేళ్లుగా రాష్ట్రం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలని పూర్తిగా మోసం చేసిందని,ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని,ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు.మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు.సంస్థా గతముగా బీజేపీ ని భలోపేతం చేసుకుంటూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికలకు తాయారు కావాలని అన్నారు.ఈ సందర్భంగాపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూదేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,కాంగ్రెస్ పార్టీ మోసలని ప్రజల ముందు ఎండగట్టాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ,అంకిత భావంతో ముందుకు సాగాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యం గా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన సభ్యులు గజ్జల ప్రవీణ్,నర్సింహా,గట్టొజు విజయ్,రమేష్ రామకృష్ణ,అనిల్ గౌడ్,కుడుముల బాలరాజు,శ్యామ్ సుందర్,అనిత మరియు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగష్టు 1,2,తేది ల లో కల్వకుర్తి లో జరిగే సి పి ఐ 3వ మహాసభ లను జయప్రదం చేయండి

నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా 3వ, మహాసభలు ఆగస్టు, 1,2 తేదీలలో జరిగే మహాసభల జయప్రదం కొరకు వాల్ పోస్టర్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంనాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలోని ఒక ప్రవేట్ హాల్ లో నిర్వహించడం జరిగింది సిపిఐ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )దేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించకుండా ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నది, అని 1925 డిసెంబర్ 26న ఏర్పడిన సిపిఐ పార్టీ దేశ స్వతంత్రం ఉద్యమంలో పాల్గొని వందలాది మంది నాయకులు దేశం కోసం అమరులైన చరిత్ర కలిగిన పార్టీ అని సిపిఐ పార్టీ బ్రిటిష్ ప్రభుత్వం చే నిషేదానికి గురి అయిన పార్టీ సిపిఐ ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలను కూడగట్టి హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పరిచి పాలకులను ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరు జరిగిన ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించింది, అని హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని మహోత్తమమైన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నిర్వహించి నిజాం నవాబును గద్దె దించి తెలంగాణ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలు రజాకార్ల నుండి సామంత రాజులు, దొరలు భూస్వామ్ల నుండి ప్రజలకు వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించి దున్నేవాడికే భూమి కావాలని నినాదం ఇచ్చింది భూమిలేని ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంపి%శీ%చిన చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే దక్కింది అని



అన్నారు,భూమిని పంచిన పార్టీ ఆ పోరాటంలో 400 మంది నాయకులను కార్యకర్తలు కోల్పోయిన వెన్ను చూపకుండా పోరాటం నిర్వహించింది, ఆనాటి నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు అనేక పోరాటంలో ముందుండి ఉద్యమాలు నిర్వహించింది, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను అమ్మకాలను వ్యతిరేకిస్తూ పెరుగుతున్నటువంటి పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను పెంపుదలను వ్యతిరేకిస్తూ దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని దేశవ్యాప్తంగా అనేక ఆందోళన నిర్వహించింది,నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల వ్యవసాయానికి జీవనాధారమైన మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పైన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ నుండి మహబూబ్నగర్ వరకు పాదయాత్ర చేసి కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం,ధర్నాలు, రాస్తరోకోలు అప్పటి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో అనేక దఫాలుగా ఆందోళన నిర్వహించి 1987లో నేడు ఎం జి కే ఎల్ ఐ మొదటి పంపు ఉన్న రేగుమాను గడ్డ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించి అసెంబ్లీ ముట్టడించిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని సాధించడంలో ముందు వరుసలో నిలిచిన పార్టీ సిపిఐ మాత్రమే నాగర్ కర్నూల్ జిల్లాలో లభ్యమవుతున్న వనరులను ఉపయోగించి కాగితం పరిశ్రమలు సిమెంట్ పరిశ్రమలు మామిడి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకు వస్తున్న పార్టీ సిపిఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని నిరంతరం ప్రజల పక్షాన ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న పార్టీ సిపిఐ మాత్రమే, 100 సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక బలిదానాలు యాగాలు చేసిన భరత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభలు పూర్తి పట్టణం కేంద్రంలో ఆగస్టు ఒకటి రెండు తేదీలు నిర్వహిస్తున్నాము ఈ మహాసభల ప్రారంభ సందర్భంగా ఒకటవ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రదర్శన 3 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నాం ఈ బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా బహిరంగ సభ దోహదపడుతుందని అన్నారు నాగర్కర్నూల్ జిల్లా నలుమూలల నుండి బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాం, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, సిపిఐ తాడూరు మండల సహాయ కార్యదర్శి ధాంగట్ల వెంకటస్వామి, తాడూరు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి గొర్ల సత్యం, ఠాగూర్, శ్రీనివాసులు, ఆంజనేయులు రామకృష్ణ కొండన్న గౌడ్, ఈర్ల నారాయణ, రమేషు, హుస్సేన్ ,పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు,

## తాగిన మైకంలో పోలీసు అధికారుల విధులకు ఆటంకం పరుస్తూ, అర్ధరాత్రి ఆత్మహత్య యత్నం చేసుకున్న వ్యక్తి పై కేసు నమోదు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).తాగిన మైకంలో పోలీసు అధికారుల విధులకు ఆటంకం పరుస్తూ, అర్ధరాత్రి ఆత్మహత్య యత్నం చేసుకున్న వ్యక్తి పై 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని 1 టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 28న,అనగా సోమవారం రాత్రి సుమారు 11.00 గంటల సమయములో నల్గొండ పట్టణ నివాసి అయిన రావిళ్ల నర్సింహా తండ్రి తిరుపతయ్య, వ. 40 సం.లు, కులము కమ్మ, అను అతడు త్రాగిన మత్తులో మోటార్ సైకల్ నడుపుకుంటా వెల్లుచుండగా, రాత్రి విధులలో ఉన్నఎస్ ఐ జె. సైదులు డి వి కె రోడ్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా, నర్సింహా కు 155 ఎం జి/100 ఎమ్ ఎల్ ఆల్కహాల్ రీడింగ్ వచ్చినది. అది దృష్టిలో పెట్టుకొని, సదరు రావిళ్ల నర్సింహా పోలీసువారి విధులను నిరోదించు (ఆటంక పరచాలనే) ఉద్దేశ్యముతో, తన శరీరముపై ఎక్కడో పెట్రోల్ పోసుకొని రాత్రి సుమారు 11.30 గంటలకు నల్గొండ 1 టౌన్ పోలీసు స్టేషన్ మెయిన్ గేట్ లో నుండి లోపలికి వస్తుండగా, అక్కడే పార్కింగ్ స్థలంలో ఉన్న హెూంగార్డ్ ప్రవీణ్, ఎవరు నువ్వు, ఏమైంది, అని అడుగుతూ అతని దగ్గరికి వెళ్తుండగా, తన పైనే డ్రంకెన్ డ్రైవ్ కేసు వేస్తారా అంటూ, ముందుగానే తన వెంట తెచ్చుకున్న లైటర్ తో తనకి తాను కాల్చుకునేందుకు ప్రయత్నిస్తుండగా, అది గమనించిన ప్రవీణ్ ఆపడానికి వెళ్ళగా, కాల్చుకునే క్రమంలో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో, వెంటనే విధులలో ఉన్న అంజత్ కానిస్టేబుల్ బెడ్ షీట్ కప్పి మంటలు ఆర్పి, అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే అతని ప్రాణాలు కాపాడాలని, చికిత్స గురించి ఆసుపత్రి కి తరలించడము జరిగింది. ఈ క్రమంలో ప్రాణాలకి తెగించి అతనిని కాపాడటానికి ప్రయత్నించిన హెూంగార్డ్ ప్రవీణ్ చేతులకి గాయాలయ్యాయి. ఇట్టి విషయములో పోలీస్ అధికారుల విధులని నిరోధిస్తూ, అర్ధరాత్రి తాగిన మైకంలో ఆత్మహత్య యత్నం చేసిన రావిళ్ల నర్సింహా పై కేసు నమోదు చేసి విచారణ జరుపుచున్నట్లు నల్గొండ 1 వ పట్టణ ఇన్స్ పెక్టర్ ఏ .రాజ శేఖర్ రెడ్డి తెలిపారు.

## హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది



తుర్కపల్లి ,(**లోకల్ గైడ్**):కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని బిజెపి మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ కేవలం వాళ్ల ఓట్ల బ్యాంకు కోసం హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను పట్టించుకోవడం లేదని అన్నారు. రోడ్లపై ఎన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఉన్నా కానీ బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని కూల్చివేయాల్సిన అవసరం ఏమిటని అన్నారు. కనీసం గుడి యాజమాన్యానికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి దేవాలయం కూల్చివేయడం సిగ్గుచేటని అన్నారు. ఫాతిమా కాలేజ్ పూర్తి చెరువులో కబ్జాలో ఉంటే పట్టించుకోరని అన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా చేస్తున్నారని, తక్షణమే దేవాలయాన్ని కూల్చిన అధికారులను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో హిందువులంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## కార్మిక చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమించాలి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). ఏఐటియూసి అనుబంధ సివిల్ సప్లై హామాలి వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా సమావేశం మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం లో బి మహేష్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యల వారధిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని వారు అన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

నల్లగొండ (**లోకల్ గైడ్**): గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు పోలే సాంబయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర మేము అధికారంలోకి వస్తే కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు.నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడితేనే వేతనాలు వచ్చే పరిస్థితి వచ్చిందని అన్నారు. గతంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలు చేసినప్పుడు తమ మద్దతు ఇచ్చి మేము అధికారంలోకి వస్తే సమస్యలన్నీ తీరుస్తామని చెప్పిన వారు నేడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెంజర్ల సైదులు,యూనియన్ జిల్లా నాయకులు పొన్న అంజయ్య,గండమల్ల ఆశీర్వాదం,ఎండి జహీర్, పి సర్వయ్య,ఎర్ర అరుణ,కె నరసయ్య,ఎన్ నరసింహ, రమేష్, సైదులు, యాదయ్య, యాదమ్మ,వెంకటమ్మ, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవం



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి వెంట పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, దేవరకొండ శ్రీనివాస్, జాటోతు బాలు నాయక్, చిట్టి మల్ల మహేష్, పెద్ది ప్రవీణ్ గౌడ్,బిజ్జల ప్రసాద్, చంటి,ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ అన్వేష్ గౌడ్, ఎద్దు మహేష్,చర్లపాలెం గ్రామస్తులు ధర్మారపు నాగయ్య , మాజీ ఎంపీటీసీ కిరణ్, ధర్మారపు శ్రీను, ధర్మారపు చిన్న వెంకయ్య, సాయిలు ప్రశాంత్ రాజు మహేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ హనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తిరుపతిరెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆకలి కేకలు



దేవర్పుల (లోకల్ గైడ్ ) తెలంగాణ రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఆరునెలల నుండి జీతాలు రాక ఆకలితో అలమటిస్తున్న కూడా చూసి చూడనట్లు ఈ నూతన ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కళాశాల ప్రారంభం నుండి అడ్మిషన్లను పెంచుటకు చాలా కృషి చేశారు. ఇప్పటివరకు కూడా అడ్మిషన్లను పెంచుటకు వారి ప్రయత్నం వారు చేస్తున్నారు.కానీ ప్రభుత్వం చేసిన పనికి జీతాలు ఇవ్వకుండా జాప్యం చేస్తుంది.గత ప్రభుత్వం కంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైన సకాలంలో జీతాలు ఇస్తారని ఆశించారు. వీరి ఆశలు అడియాసలైయ్యాయి.కాంగ్రెస్ తను అధికారంలోకి రావడానికి మ్యానిఫెస్టోలో 12 నెల జీతం, నెలకు 42 వేల చొప్పున చెల్లిస్తామని పెట్టడం జరిగింది. కానీ దానిని ఇంతవరకు అమలు చేయడం లేదు. ఇప్పటివరకు జీతాలు వస్తాయని ఆశతో పని చేస్తున్న అతిథిఅధ్యాపకుల అమాయకత్వమా,జీతాలు సకాలంలో ఇవ్వకపోవడం ప్రభుత్వం యొక్క లోపమా,చాలా దేశాల్లో, భారతదేశంలో కూడా కొన్ని,రాష్ట్రాల్లో విద్యకు మొదటి ప్రాముఖ్యత ఇవ్వగా,మన తెలంగాణలో మాత్రం విద్యకు ఎలాంటి ప్రాముఖ్యత లభిస్తుందో విద్యావంతులకు తెలుస్తుంది. ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని సకాలంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జీతాలు ఇస్తారని అతిథి అధ్యాపకులు ఆశిస్తున్నారు.

# బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్:బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ గారి ఆదేశాల మేరకు..బి ఆర్ యస్ పార్టీ సమావేశం 14, 22, 23 వార్డులకు సంబందించిన ముఖ్య కార్యకర్తల సంబందించిన సమావేశం గారి ఆధ్వర్యంలో బిఆర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కె. గోపాల్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బి ఆర్ యస్ పార్టీ బలోపేతం, వార్డు కమిటీల ఎంపిక, విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశానిక సీనియర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామస్వామిమాజీ కౌన్సిలర్ కిరణ్ పటేల్ మాజీ కౌన్సిలర్ సురేష్ తెలంగాణ ఉద్యమకారులు మంచన్ పల్లి సురేష్ గారు,జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో తరగతులకు హాజరై, విద్యను అభ్యసిస్తే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం మల్దకల్ మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజన సదుపాయం, ఆహార నాణ్యత, సైన్స్ ల్యాబ్ తదితర వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఇందుకు గాను అవసరమైన వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు, నాణ్యమైన బోధన, మౌలిక వసతులు సమకూర్చడం జరుగుతుందన్నారు. విద్యార్థుల పఠన సామర్థ్యం ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయుల బోధనలను విద్యార్థులు శ్రద్ధగా విని, క్రమశిక్షణతో సాధన చేస్తే ఒక సాధారణ విద్యార్థి కూడా ఐఏఎస్ అధికారి, శాస్త్రవేత్త, లేదా సమాజానికి మార్గనిర్దేశకుడిగా ఏదగ గలుగుతారని అన్నారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 104 మంది విద్యార్థులు ఉన్నారని, వారు అందరూ ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించాలని అన్నారు. గత సంవత్సరం ఎవరూ ఈ పాఠశాలలో 540కి పైగా మార్కులు సాధించక పోవడం నిరాశ కలిగించిందని, ఈసారి ప్రతి ఒక్కరూ మెరుగైన ఫలితాలతో ఉత్తీర్ణులవ్వాలన్నారు.అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని జిల్లా స్థాయి కార్యక్రమాల్లో సత్కరించ నున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న చదవకాశాలను వినియోగించుకొని పక్కా ప్రణాళికతో ముందుకు సగాలన్నారు. ఈ పాఠశాల పీ.యం. శ్రీ పథకానికి ఎంపికైనందున ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని సూచించారు. విద్యార్థులు పాఠాలు బాగా అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, భోజనం వడ్డించే ముందు, ఆహార నాణ్యతను క్వాలిటీ కమిటీ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో 32వ స్థానంలో ఉన్న జిల్లా ఈసారి 23వ స్థానానికి చేరిందని, వచ్చేసారి కనీసం 15వ స్థానాన్ని సాధించాలన్నదే లక్ష్యమన్నారు. అనేక మంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల నుంచే ఎదిగారని, గద్వాల్ ప్రభుత్వ బాలుర పాఠశాల నుండీ ఉన్నత స్థాయికి చేరినవారు ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కంటు ప్రతిరోజూ చిన్న ప్రయత్నాలతో ముందడుగేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సురేష్, కో- ఆర్డినేటర్ ఎస్తర్ రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డిప్ ద్వారా సీట్ల ఎంపిక - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు.



గద్వాల, లోకల్ గైడ్ :బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో మిగిలిన సీట్లను నిబంధనల మేరకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో గ్రూప్-3 లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు లేకపోవడంతో, కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రూప్-1, గ్రూప్-2 నుండి దరఖాస్తు చేసిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో అదనపు జిల్లా కలెక్టర్ నర్సింగ రావు లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో నిర్దేశించిన ప్రైవేట్ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంనకు సంబంధించి మిగిలిన సీట్లకు మొత్తం 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. వీరిలో 1వ తరగతికి ఏడుగురు (నాన్ రెసిడెన్షియల్), 5వ తరగతికి పదమూడు మంది (రెసిడెన్షియల్) విద్యార్థులు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ ధృవపత్రాలను తీసుకొని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.లక్కీ డ్రా ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుషిత,జిల్లా కో ఆర్డినేటర్ ఆంజనేయులు, కె.జి.బి.వీ కన్వేయర్ హంపయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తుందని, ఇట్టి అవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని, అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి, రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, వారి సాధికారత కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మల్దకల్ మండలంలో ప్రస్తుతం 600 పైగా మహిళా సంఘాలు క్రియాశీలంగా పనిచేస్తుండగా, వాటిలో 8000 మందికిపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారని, ఇంకా అనేక మంది మహిళలు ఈ సంఘాల్లో చేరాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు, వడ్ల కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్ ల తయారీ వంటి ఉపాధి ఆధారిత పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. మల్దకల్ మండలంలోని మహిళా సంఘాలకు గత ఏడాది రూ.26 కోట్లు రుణంగా మంజూరు చేయగా, ఈ ఏడాది రూ.72 లక్షల వడ్డీ మాఫీ కల్పించబడిందని తెలిపారు. యూనిఫామ్ స్టిచింగ్ కోసం మహిళా సంఘాలకు రూ.4,36,000 మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు రూ.15.80 కోట్ల ఎంటర్‌ప్రైజ్ గ్రౌండింగ్ అమౌంట్ ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. మహిళల కోసం పెట్రోల్ బంక్, రూ.3 కోట్ల వ్యయంతో 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఈ పథకాలు మహిళలు ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా ఎదగేలా దోహదపడతాయని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండలానికి 900 పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతోందని, దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖలు కృషి చేస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నదని, ఈ లబ్ధిని బాధ్యతగా వినియోగించు కోవాలని, దీన్ని బ్లాక్ మార్కెట్‌కు మళ్లించవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటూ అమలు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు,సౌర విద్యుత్ ప్లాంట్లు వంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల కోసం రూపొందించిన మహా లక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి ప్రయోజనాలు అందించడం జరుగు తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుమీద మంజూరు చేస్తుండటంతో పాటు, మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు,అద్దె బస్సులు, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, కుట్టుమిషన్లు వంటి వ్యాపార అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో వడ్డీ లేని రుణాలు, ఆదాయ మార్గాలు అందిస్తున్నా మన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, సన్న బియ్యం పథకాన్ని దేశంలోనే ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మల్దకల్ మండలంలో సాగు నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయాలు, రోడ్లు, వైద్య, విద్యా రంగ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల చేయూత పెన్షన్ మహాగర్జన సభ ఆగస్టు 13 నా విజయవంతం చేయాలి

## వికారాబాద్ జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:వికలాంగులు మరియు వృద్ధుల, వితంతువుల పెన్షన్ల పెంపుకై ఆగస్టు 13న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ లో జరగబోయే వికలాంగులు చేయుత పెన్షన్ దారుల మహా గర్జన సభకై ఆగస్టు 2న కొడంగల్ లోని మురారి ఫంక్షన్ హాల్ లో జరగబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభ విజయవంతంకై వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ వద్ద వీహెచ్పీఎస్ ,విలేకరుల సమావేశంలో.ఈ విలేకరుల సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ గౌరవ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరావు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ ఏం ఎస్ ఎఫ్ ,జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ లూ పాల్గొని మాట్లాడుతూ.వృద్ధులు వితంతువులు మరియు ఒంటరి మహిళలు బీడీ కార్మికుల పెన్షన్ 2000 నుంచి 4 వేలకు పెంచాలని అదేవిధంగా వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 పెంచాలని కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి పదిహేను వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో జరగబోయే వృద్ధులు వితంతువులు వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేసుకోవడంలో భాగంగా ఆగస్టు రెండున కొడంగల్ లోని మురారి ఫంక్షన్ హాల్ లో చేయూత వికలాంగుల పెన్షన్ దారులతో మహాగర్జన కార్యక్రమానికి వృద్ధులు వితంతువులు వికలాంగులు భారీగా తరలివచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కోడంగల్ నియోజకవర్గం లో ఈ సమావేశం ఉంటుంది కావున ఎన్నికల కంటే ముందు ఆయన ఇచ్చిన మాటనే ఇది కాబట్టి తక్షణమే వాళ్ళ డిమాండ్లను నెరవేర్చాల్సిందిగా లేనిపక్షంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాది ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల ఆగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని వీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి, సోమశేఖర్ మాదిగ , విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్ చేత పెన్షన్దారుల జిల్లా అధ్యక్షురాలు మంజుల జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య మహిళ నాయకురాలు పుష్పరాణి ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి గడగళ్ల జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపల్ అభివృద్ధి కి రూ.40 కోట్లు ఆదర్శ మున్సిపాలిటీగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు

## పార్టీలకు అతీతంగా పనుల్లో వేగం
## మినీ ట్యాంక్ బ్యాండ్ గా కాశన్న కుంట
## కొత్త కాలనీలలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల ఏర్పాటు
## అందరూ సహకరిస్తేనే అభివృద్ధిలో పరుగు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొత్తూరు.(లోకల్ గైడ్):కొత్తూరు పురపాలిక లో చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమావేశంలో కొత్తూరు ఆదర్శ మున్సిపాలిటీగా మారడానికి కావాల్సిన పనులపై చర్చించారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఇంటింటికి మద్యం క్యాబినెట్ ఆమోదించడం సిగ్గుమాలిన చర్య

## బి ఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ మాట్లాడుతూ.......కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేక ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక తెలంగాణ ప్రజలను మత్తులో ముంచి కాలం గడపాలని చూస్తున్న కాంగ్రెస్కెసిఆర్ పాలనలో ఇంటి ఇంటికి తాగునీళ్లు ఇస్తే కాంగ్రెస్ పాలనలో గ్రామ గ్రామానికి వైన్స్ షాపులు ఇస్తున్నారునిన్న జరిగిన క్యాబినెట్లో ఇప్పటినుండి మున్సిపాలిటీ ఒక పబ్బులు గ్రామానికి ఒక వైన్స్ పెట్టి రాష్ట్ర ఆదాయం దండుకోవాలని దద్దమ్మ మంత్రులు ఆలోచన విరమించుకోవాలిగతంలో రేవంత్ రెడ్డి కేసిఆర్ తెలంగాణను తాగుబోతు తెలంగాణగా మార్చిందని ఆరోపించి ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధిస్తా అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ చట్ట సవరణ చేయడం సిగ్గుచేటుప్రస్తుతం ఉన్న వైన్ షాప్ ల లైసెన్సులను ఫీజు 2లక్ష రూపాయలు ఉన్నదాన్ని 3 మూడు లక్షలకు పెంచడం ఏమిటి అన్నారుమేనిఫెస్టోలో తెలంగాణ యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక విచ్చలవిడిగా మద్యం విక్రయించి తెలంగాణ యువతను మద్యం మత్తులో ముంచాలని కుట్ర జరుగుతోంది.

# విద్యార్థి దశనుంచే సామాజిక బాధ్యత కలిగించేలా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ మరియు ట్రస్మా కార్యవర్గం కలిసి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు సేవా కార్యక్రమాలపై అవగాహన సోషల్ సర్వీస్ ఫీల్డ్ వర్క్ ప్రాజెక్టు కి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ మాట్లాడుతూ ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్రమాలు అందరికి స్ఫూర్తివంతమైనవన్నారు.. అలాగే విద్యార్థులకు చిన్నప్పటినుండే సేవా మార్గం వైపుగా నడిపించే దిశగా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కల్పించటం గొప్ప విషయం అన్నారు.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చైతన్యవంతులవుతరన్నారు.అనంతరం ట్రస్మా కార్యవర్గం జయసింహ గౌడ్ మాట్లాడుతూ తమ వంతు సహకారం ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు..అలాగే ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానందం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించటం ద్వారా మంచి ఆలోచన సన్మార్గం వైపుగా సామాజిక బాధ్యతతో విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు.. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, ఐలేని సంతోష్ మరియు ట్రస్మా కార్యవర్గం నర్సింగరావు,అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఫహీమ్ దాదా



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు జూలై 26,27 తేదీలలో అశ్వరావుపేటలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి జిల్లా వ్యాప్తంగా 23 మండలాల నుండి 700 మంది సిపిఐ పార్టీ ప్రతినిధులు హాజరై రెండు రోజులు మహాసభలను విజయవంతం చేశారు. సుమారు పది సంవత్సరాల నుండి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ఐ లో పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ, గత కొన్ని రోజుల క్రితం ఏఐవైఎఫ్ జూలూరుపాడు లో జరిగిన మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఉద్యమాలు చేస్తూ నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని మణుగూరులో జరిగిన గత 2వ మహాసభలలో సిపిజి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా ఉంటుందని పోరాటాలు చేస్తూ, అతి చిన్న వయసులోనే కొత్తగూడెం ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి, అశ్వరావుపేటలో జరిగిన సిపిఐ మూడవ మహాసభలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోవడం జరిగింది, ఫహీమ్ దాదా స్పందిస్తూ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని నేటి యువతరం రాజకీయాల వైపు రావాలని సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా యువతకు చైతన్యం కలిగిస్తానని, సిపిఐ పార్టీతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. నాపై నమ్మకం విశ్వాసంతో జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి సిఎండి బలరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రజాక్



భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):సింగరేణి చైర్మన్ అండ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ పర్యావరణ ప్రేమికులు బలరాం(ఐఆర్ఎస్) పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జీకే ఓసీలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించరు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.ఎండి బలరాంకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ వారి బృందం ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ బలరాం ఐఆర్ఎస్ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించారని, స్వయంగా నిన్నటి వరకు 19775 మొక్కలు నాటడం జరిగిందని నేడు 225 మొక్కలు నాటి సింగరేణిలోనే చరిత్ర సృష్టించి 20,000 మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు అని అన్నారు. కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా గత ఆరేళ్లలో 20 వేలకు పైగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు విశ్వ గురు వరల్డ్ రికార్డు ప్రదానం చేయడం సింగరేణి సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు విప్లవ రెడ్డి,భీముడు,పోశం శ్రీనివాస్ , క్రాంతి కుమార్, మోహన్ , కాసర్ల సమ్మయ్య , మల్లారపు కొమురయ్య , గోపు కుమార్ , సత్తార్ తారామరాజు , భరత్ ,లక్ష్మణ్ రాజు,దుర్గా సింగ్ , కనకం కుమారస్వామి , పవన్, రాజేంద్ర ప్రసాద్ , వసంత్ , కనకరాజు , ప్రసాద్ , కనకం కుమారస్వామి , సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42% రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటే సహించేది లేదు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్):.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకునే ప్రయత్నాలను సహించేది లేదని, బీసీ ఎంపీలందరు పార్లమెంట్ లో బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టే కోలు దీపెందర్ కోరారు.మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చినా, ఆర్డినెన్స్ తెచ్చినా కోర్టుల్లో నిలవదనే గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని హితవు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు, కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీ రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపి 3 నెలలు గడిచిందన్నారు. అయినా నేటికీ దానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తూ, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు అంటూ తప్పించుకోవడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బీసీలకు అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్లలో సైతం ముస్లిం సమాజం ఉన్నదని గుర్తుచేశారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన చాలా రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లను మత ప్రాతిపదికన అమలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో కూడా ఉందన్నారు. ఇక బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంలో పాలుపంచుకొని ఈ రోజు బీసీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వం పై బీఆర్ఎస్ ఢిల్లీలో ధర్నా చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగోని వెంకట్, జె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.ఏ .ఓ.యూ .ఆర్ సి ఓ బొజ్జ అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు.

ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టేలా శివకుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్). నలగొండ జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొజ్జ అనిల్ కుమార్ గారిని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ గారు గౌరవప్రదంగా కలిసి పూల మొక్క బహుకరించే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి స్వామి సెంట్రల్ కమిటీ నెంబర్ కొండేటి నరేష్ గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి హ్యూమన్ రైట్స్ నాయకులు అమృతరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి రాష్ట్ర కార్యదర్శి బాకీ తరుణ్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ గోపి నాయక్ సునీల్ సురేందర్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు

# బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు

మేడి హరికృష్ణ ఘన సన్మానం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్).నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు లోని నకిరేకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చింతమల్ల నిపున్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2025లో 67-70 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి, ఆగస్టు 7 నుంచి 13 వరకు ఉత్తరప్రదేశ్, గ్రేటర్ నోయిడాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. అదే గురుకుల పాఠశాల స్కూలుకు చెందిన మరో ఇద్దరు విద్యార్థులు బి.గౌతమ్, జి నికర చక్ర సేన,రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ శాలువాతో సన్మానించి అభినందించారు.“పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులు ఈ స్థాయికి చేరటం గర్వకారణం. సరైన మార్గనిర్దేశం, శిక్షణ ఉంటే గ్రామీణ యువత ఎంతదూరమైనా వెళ్ళగలదని విద్యార్థులు నిరూపించారు.జాతీయ స్థాయిలోనూ మెరిసి రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టాలని ఆకాంక్షిస్తున్నాం” అని మేడి హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దరావత్ బాలోజీ, కోచ్ షేక్ పేట అకాడమీ హెచ్ శ్రీకాంత్, పాఠశాల పిడి కొంగరి వెంకటేశ్వర్లు, పిటి కే.మహేష్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిలిపివేయండి....

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేత స్థానికులు



లోకల్ గైడ్, గండిపేట్ : బీజేఎంసీ పరిధిలో ని గంధం గూడ లోని పలు కాలనీల మధ్య మురుగు నీరు శుద్ధి కేంద్రం ( ఎస్. టీ. పి ) నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని స్థానిక కాలనీ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీ, పాటు మరో ఐదు కాలనీల ప్రజలు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నివాస ప్రాంతాల మధ్య సిద్ది కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల వాతావరణ కాలుష్యం, శుద్ధి కాలుష్యం, దుర్వాసనతో పాటు ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. చిన్నారులు వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారికి ఇది ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పలుమార్లు కాలనీవాసులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలవగా ఆయన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయంపై సమీక్షించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ డైరెక్టర్ లక్ష్మి బాయ్, జంగయ్య, సత్యనారాయణ, ప్రభాకర్, రాంప్రసాద్, హరీష్ గౌడ్, శ్రీనివాస్, రఘు , ఆల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నాం

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి.









నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోనిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని, రెండు కోట్ల 80 లక్షల మంది సభ్యులు ఉండేవారని, ఆ సంఖ్య ఇప్పుడు 97 లక్షలకు పెరిగిందని, మూడు కోట్ల 15 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు.సమాజంలో ఎక్కువ శాతం మంది పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే కొత్తగా 10800 రేషన్ కార్డు ఇస్తున్నామని, 52,000 మందికి కొత్తగా లబ్ధిదారులను చేర్చడం జరిగిందని తెలిపారు.అర్హులైనవారందరికి రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గత 3 సార్లు గరిష్ట స్థాయికి నీరు చేరడం అదృష్టం అని అన్నారు. వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ సమన్వయంతో గత యాసంగి ,వానకాలం కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించడం జరిగిందని, భారత దేశంలో ఇప్పటివరకు ఇంత పంట పండలేదన్నారు.పంట పండించడమే కాకుండా ప్రతి గింజ కొంటున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో నాగార్జున్ సాగర్ ప్రాజెక్టు గొప్పదనాన్ని మర్చిపోలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయలేదని అన్నారు. నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల 65398 రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా 62155 ఇచ్చామని, నాగార్జునసాగర్ నియోజక వర్గంలో కొత్తగా 10747 కార్డులు ఇవ్వడం సంతోషమని, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత పవర్, అలాగే రైతు రుణమాఫీ, రైతుభరోసా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. గడచిన 18 ఏళ్లలో మొదటిసారిగా జూలై నెలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అన్ని గేట్లు తెరవడం చారిత్రాత్మకమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పెద్దవూర మండలంలోని 1200 కొత్త కార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. రేషన్ కార్డు స్కాలర్షిప్స్, పాఠశాలలు, ఆరోగ్య విషయాలకు లబ్ధి పొందేందుకు ప్రయోజనం చేకూరుస్తుందని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, చనిపోయిన వారి పేర్లు తొలగించడం, కొత్తవారిని ఎక్కించడంలో ప్రజలు సహకరించాలని, త్రిపురారం, పెద్దవూర మండలాలలో ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తుల సమర్పణలో తప్పిపోయిన గ్రామాల్లో త్వరలోనే సరి చేస్తామని, ధాన్యం కొనుగోలులో పెద్దపురం మండల పిఎసిఎస్ జిల్లాలోని మూడవ అతిపెద్ద కేంద్రంగా నిలిచిందని, సన్న బియ్యం లో సైతం పెద్దవూర రెండవ స్థానంలో ఉందని, రేషన్ కార్డు రాని వారికి వారంలో ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తదితరులు మాట్లాడారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సత్యం, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం ఒక లాభదాయక వృత్తి మాత్రమే కాదు.. పర్యావరణ హితం కూడా

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు తేనెటీగల పెంపకం కిట్లను పంపిణీ

ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, సింగరేణి డైరెక్టర్ పా, డైరెక్టర్లు







భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమమని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు సిఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో మంగళవారం జరిగిన తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు.ఖర్చుకు వెనకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్లో తేనెకు ఉన్న గిరాకితో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని, కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. తేనెటీగలపై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి కూడా సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు

సభల్లో పలు తీర్మాణాలు ఆమోదం

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి

స్థానిక ఎన్నికల్లో బల్బంగా ముందుకు సాగుదాం

బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి) : ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహించామని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు . మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రధాన్యత కల్పించామని, మహాసభ వేధికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అద్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాధన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టిసి డిపో, హర్టీకల్చర్ యూనివర్సిటి, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తిర్మాణాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలాని తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐఖ్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్టి సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అడ్డగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిత తనిఖీలు...

## ప్రజల త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలి...

## అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తాండూరు మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి చంద్రయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని సమస్యలను తాహసిల్దార్ జ్యోత్స్న ను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం గత నెల నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని,అదేవిధంగా మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి మీ సమస్యలపై అధికారులు స్పందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ నాయకులతో మాట్లాడి మీకు ఎలాంటి సమస్యలున్న నేరుగా తమకు తెలియజేయాలని తెలిపారు. అనంతరం తమ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలని,పరిధిలో లేని వాటిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టరు వెంట బెల్లంపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా దేవాలయంలో వందలాది మంది భక్తుల పూజలు

## కాటు వేసిన కడుపారా పూజ చేయడం మనిషి గొప్పదనం





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): ఎన్ని పాలు పోసి పెంచిన పాము గుణం పెంచిన వాడినైనా కాటు వేయడమే అలాగే ఎంత మనిషిపై నమ్మకం పెట్టుకున్న ఆ నమ్మిన వారిని మోసం చేయడం అనేది మనిషి గుణం కాటు వేసిన కడుపారా పూజ చేయడం మనిషి గొప్పదనం మోసపోతాను అని తెలిసిన ప నమ్మడం అదే మనిషి గొప్పదనం నాగుల పంచమి దేవాలయంలో వందలాది మంది భక్తులు పుట్టలో పాలు పోల్చుకొని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నవరసాభిషేకం సర్పరుద్రునిగా అలంకరణ లో దర్శనమిచ్చిన రుద్రేశ్వర స్వామి మంగళవారం రోజు ఎవరైతే ఆ స్వామివారి పూజిస్తారు వారికి వివాహము సంతానము సకల బాధలు తొలగిపోతాయి అన్నారు.

# ప్రాచీన గ్లోబల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని జిల్లా విద్యాధి కారికి వినతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్






లోకల్ గైడ్: సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లా , పటాన్చెరు మండల్, బానూరు ప్రాంతంలో ఉన్న ప్రాచీన గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్, కార్యదర్శి టి.రాజేష్.లు మాట్లాడుతూ బానూర్ ప్రాంతంలో ఉన్న ప్రాచీన గ్లోబల్ స్కూల్ రెండవ తరగతి విద్యార్థికి అడ్మిషన్ ఫీజు 34,600 రూపాయలు ఉంది. స్కూల్ ఫీజు రెండో తరగతి విద్యార్థికి 1,86,600 రూపాయల హాస్టల్ ఫీజు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు దోచుకుంటున్న ప్రాచీన గ్లోబల్ స్కూల్ యాజమాన్యంపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రాచీన గ్లోబల్ స్కూల్ పై జిల్లా విద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు టి, అర్జున్, జి ,శేఖర్ , రవి, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, బిజెపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.. "పాపా రావు" జిల్లా సంస్థాగత ఎన్నికల ప్రభారీ..




కొత్తూరు. **(లోకల్ గైడ్):** ఈరోజు కొత్తూరు మండలంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశానికి ముఖ్య అతిథులు గా స్థానిక సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారీ పాపా రావు , జిల్లా కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,అందే బాబయ్య పాల్గొని,కార్యకర్తలను దిశానిర్దేశం చేసారు. వారితో పాటు అముడా పురం నర్సింహా గౌడ్,నర్సింహా రెడ్డి,మంగళి రమేష్,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపా రావు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను,వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని అన్నారు. అదేవిదంగా దేశంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని,స్థానికంగా పార్టీ ని బలోపేతం చేసుకోవాలని సూచించారు. దేశం లో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక రంగాలలో భారత్ అభివృద్ధి చెందిందని,అదేవిదంగా రైతుల కోసం కేంద్రం అనేక పథకాలు అమల్లోకి తెచ్చిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం లో బీఆర్ఎస్ కు స్థానం లేదని,కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బిజెపి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని అన్నారు. కాబట్టి అందరూ కలిసికట్టుగా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాణిక్యం,జొల్లు కుమార్,విక్రమ్ రెడ్డి,బావండ్ల మంజుల,మల్లారెడ్డి,వనం శ్రీనివాస్,గొడుగు గణేష్,నర్సింలు,శేఖర్ యాదవ్,హన్మంత్ నాయక్,రాఘవేందర్,విద్య,గోగుల గోపాల్, మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత వైద్యులదే

## వైద్యాధికారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## మాక్లూర్ లో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యాధికారులదేనని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాక్లూర్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి సెంటర్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, శాఖా గ్రంథాలయం, సబ్ పోస్టాఫీస్ తదితర కార్యాలయాలను కలెక్టర్



ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఇందిరమ్మ ఇళ్ళ ప్రగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా మాక్లూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ బడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని, పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యాక్సినేషన్, టీ.బీ



నిర్ధారణ పరీక్షలు శత శాతం జరిగేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీ.హెచ్.సీతో పాటు దీని పరిధిలోని ఆరు సబ్ సెంటర్ల ద్వారా అందించాల్సిన వైద్య సేవలు పక్కాగా ప్రజలకు అందేలా పర్యవేక్షణ జరపాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే, వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే గురుతర బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ఆ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్ కు ఆనుకుని ఉన్న ఎంఈఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించగా, పలువురు సిబ్బంది విధుల్లో లేకపోవడాన్ని గమనించి హాజరు పట్టికను తనిఖీ చేశారు. సిబ్బంది గైర్హాజరు గురించి ఇంచార్జ్ ఎం.ఈ.ఓ సత్యనారాయణను ఆరా తీయగా, సెలవులో ఉన్నారని తెలిపారు. అక్కడినుండి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలుకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని రైతులు తెలిపారు. గోడౌన్ వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును ప్రదర్శించడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, శాఖా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో అది మూసి ఉండడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించి, లైబ్రరీ ఎందుకు తాళం వేసి ఉందని నిలదీశారు. జిల్లాలోని 24 గ్రంథాలయాలు సమయ పాలన పాటించేలా పర్యవేక్షణ జరపాలని, ఇకనుండి రోజువారీ నివేదికను తనకు పంపాలని ఆదేశించారు. లైబ్రరీని తెరిపించి, అందుబాటులో ఉన్న పత్రికలు, పుస్తకాలు, మ్యాగజైన్స్, పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్ని గ్రంథాలయాలు తెరిచి ఉండేలా చూడాలన్నారు. అనంతరం సబ్ పోస్టాఫీస్ ను సందర్శించిన కలెక్టర్, ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. నగదు కొరత నెలకొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లబ్దిదారులకు సకాలంలో పెన్షన్ మొత్తాలను అందజేయాలని సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వాకబు చేశారు. మంజూరీలు పొందిన ప్రతి లబ్దిదారు ఇంటి నిర్మాణం చేపట్టేలా ప్రోత్సహించాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ అవసరమైన వారికి ఐకేపీ ద్వారా రుణం అందేలా చొరవ చూపాలని సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుకు సైనికుల్లా పనిచేయాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయితిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలు గెలిచేలా నాయకులు,కార్యకర్తలు ప్రణాళికలు రూపొందించాలనితెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆర్ జి పి ఆర్ ఎస్ ఇంచార్జి సుభాష్ యాకరాన్ పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి అధ్యక్షతన మంచిర్యాల జిల్లా స్థాయి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామంలోని సమస్యలను స్థానిక నేతలు దగ్గరుండి పరిష్కరించాలని కోరారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్న గ్రామీణ నాయకులను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశాలు నిర్వహించాలని,పట్టణ,గ్రామీణ స్థానిక పాలనలో అనుభవం ఉన్న నాయకులతో మండలాల సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. సర్వోదయ సంకల్ప 3రోజుల శిబిరాలను ఏర్పాటు చేసి శిక్షణ కార్యమాలు నిర్వహించాలని,పంచాయితీ చట్టాలను బలోపేతం చేసేలా ఆర్థిక సంస్కరణలు,ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ నాయకులు,జిల్లా మాజీ జడ్పీటీసీలు,సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,దేవేందర్ యాదవ్



లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు.:కొత్తూరు మండల నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ తండ్రి ఇటీవల కాలంలో మరణించిన కారణంగా కోళ్లపడకల్ గ్రామం లోని వారి నివాసం వెళ్లి ఆంజనేయులు గౌడ్



ని పరామర్శించి మనోధైర్యాని కల్పించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్. దేవేందర్ యాదవ్.వారితో పాటు కౌన్సిలర్స్ మాదారం నర్సిములు గౌడ్,గోపాల్ గౌడ్ యువ నాయకులు శివాచారి,నరేందర్ రెడ్డి,శ్రీను గౌడ్,సాగర్ అంజి, తదితరులు పరామర్శించారు.

# హైదరాబాద్ మేయర్ కాలభైరవ స్వామి పూజలు


Hyderabad Mayor | కాలభైరవుని సేవలో హైదరాబాద్ మేయర్

కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రం లో (ఇసన్నపల్లి) గల కాలభైరవ స్వామి ఆలయంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మేయర్?కు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి తొలిసారిగా విచ్చేసిన మేయర్?కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కాశీ క్షేత్రం తర్వాత ఇసన్నపల్లిలోనే వెలసిన పవిత్ర దేవాలయమని అన్నారు . కాశీ క్షేత్రం తర్వాత దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక కాలభైరవ స్వామి ఆలయం ఇదేనని గ్రామస్థులు చెబుతారు. కార్తీక బహులాష్టమి రోజు శ్రీ కాలభైరవ స్వామి జయంతిని ఇక్కడ ప్రతి ఏటా ఎంతో ఘనంగా జరుపుతారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని వారు వివరించారు. మొక్కులు తీర్చే కాలభైరవ స్వామి సందర్శనార్థము ఉమ్మడి నిజామాబాదు ,కామారెడ్డి జిల్లాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు . దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుంది . వచ్చే భక్తుల సౌకర్యార్థం దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు . ముఖ్యంగా కామారెడ్డి ప్రాంతంలో కాలభైవ స్వామి దేవాలయం ఎంతో ఆదరణ కలిగి ఉంది . దేవాలయ సమీపంలో గల బావి నీటితో స్నానం చేసి ,అక్కడి నీటిని తీసుకవచ్చి కాలభైరవికి అభిషేకం చేయడం ఓ ప్రత్యేకత . అలాగే తమ మొక్కుల తీరాలని కోరుతూ ఎర్రని వస్త్రంలో కొబ్బరి కాయను ఉంచి ముడుపు కట్టడం ఓ ఆనవాయితీగా కొనసాగుతుంది .

# బాలసరస్వతి నగర్ లో ఇంకుడు గుంతల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, లోకల్ గైడ్ జూలై 29, : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాలసర స్వతి నగర్ లో మంగళవారం కార్పొరేటర్ శ్రవణ్,అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి భూమిలోకి పంపి భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంత పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, మల్కాజిగిరి డివిజన్ పరిధిలో 11 లక్షల రూపాయలతో పూర్తి పనులు చేపట్టనుండగా, దాదాపు 50 వేల రూపాయలతో బాలసరస్వతి నగర్ లో ఇంకుడు గుంత నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి తీసుకుని వచ్చారు. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను రోడ్లపై పడేసి వెళ్తున్నారని చెప్పారు. వెంటనే స్పందించిన శ్రవణ్ అక్కడ రోడ్డుపై చెత్త పారవేయవద్దని సూచన బోర్డును ఏర్పాటు చేయించారు. కాలనీలోస్ట్రీట్ లైట్స్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్,ఈ సమస్యను పరిష్కరించా లని సంబంధిత ఎలక్ట్రికల్ ఏ.ఈ వెంకటేష్ ను ఆదేశించారు. కాలనీలో పోలీస్ పెట్రోలింగ్ ను మరింత పెంచాలని కార్పొరేటర్, ఎస్ ఐ శంకర్ ను ఫోన్ ద్వారా కోరారు. బాలసరస్వతి నగర్ లో నాలా పనులను పూర్తి చేసినందుకు కాలనీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్, ఏఎంఓహెచ్ మంజుల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఏ గిరి, కాలనీ వాసులు ప్రవీణ్ యాదవ్,జైకృష్ణ, షాలిని, నరేష్, అనురాధ, వెంకట్, సుభద్ర, శ్రీనివాస్,రవి, సుబ్బా రావు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో జాతీయగీతం ఆలపించాలి.

## - మాజీ జవాన్ విద్యాసాగర్.

## - డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేత.



లోకల్ గైడ్/ తాండూర్: గ్రామ పంచాయతీ,మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తప్పనిసరి జాతీయ గీతం ఆలపించాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మాజీ జవన్,ఎంపిటిసి విద్యాసాగర్,గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి,నరేష్ రెడ్డి లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రానున్న సర్వసభ్య సమావేశాలలో జాతీయ గీతాన్ని పాడి సమావేశాలు ప్రారంభించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. జాతీయ గీతాన్ని పాడి దేశ ఔన్నత్యాన్ని చాటాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలం బోయపల్లి గ్రామపంచాయతీలోని ఇప్ప రాజేశం అనే దళిత వ్యక్తి సోమవారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,అతని ఆరోగ్య పరిస్థితి బాలేదని కరీంనగర్ లోని ఆసుపత్రి తరలించడంతో అప్పటికే అతను మరణించాడని వైద్యులు తెలిపారు.మృతుడు కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం సహాయం కోరారు.అక్కడికి వెళ్లిన నాయకులు సమస్యను ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్ళి మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం నుండి అన్నివిధాల సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అదేవిధంగా టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,మాజీ సర్పంచ్ భూమయ్య,సీనియర్ నాయకులు మాసాడి తిరుపతి తదితరులు నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పోరాడే సంఘం 11 0 4 మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 11 0 4 యూనియన్ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షులు టి. జైపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రాంతీయ కార్యదర్శి ఎన్. వెంకటయ్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సాహపరిత వాతావరణంలో హైదరాబాద్ బైపాస్ రోడ్, గడియారం సెంటర్ నుండి 11 04 వర్ధిల్లాలి అనే నినాదాల హర్ష ద్వానాల నడుమ భారీ బైక్ ర్యాలీతో సమావేశ వేదిక రత్న ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. సర్వసభ్య సమావేశ ప్రారంభానికి ముందుగా రాష్ట్ర అధ్యక్షులు వేమునూరు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అరుణ పతాక ఆవిష్కరణ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ ధృర్యులను 1104 యూనియన్ ఒంటరి పోరాటంతో సమర్థవంతంగా ఎదుర్కొన్న ఫలితంగానే నేటికీ ప్రభుత్వ రంగంగా విద్యుత్తు రంగం కొనసాగుతుందన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఏదైనా మేలు జరిగిందంటే అది కేవలం 11 0 4 ఉద్యమ పోరాట ఫలితమే అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత విద్యుత్ ఉద్యోగులుగా 1104 యూనియన్ ఆధ్వర్యంలో మన వాదనను గట్టిగా వినిపించామన్నారు. అందులో నల్గొండ విద్యుత్ ఉద్యోగుల పాత్ర గర్వనీయమైన దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేమనూరు వెంకటేశ్వర్లు కార్యనిర్వాహ అధ్యక్షులు కే రాజేందర్ ప్రధాన కార్యదర్శి జి సాయిబాబు అదనపు ప్రధాన కార్యదర్శి జి వరప్రసాద్, . ఆర్ .జనార్ధన్ రెడ్డి,. ఏ వెంకటేశ్వరరావు. వి కృష్ణారావు,. పి. సురేందర్,. సి. వి. అన్నయ్య, సిహెచ్ విద్యాసాగర్ రావు బి వెంకటయ్య , ఎం శ్రీనివాసాచారి డి ప్రభాకర్ ఏ వేణు ఎన్ వెంకన్న ఎం భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు ఎల్ సీతారాములు వేంరెడ్డి రాంరెడ్డి శ్రవణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సంరక్షణ సదస్సు



లోకల్ గైడ్: అశ్వారావుపేట : మండల పరిధిలోని వినాయకపురం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కొత్త మామిళ్లవారి గూడెం గ్రామస్థాయి జన సంరక్షణ సదస్సు నిర్వహించారు. వినాయకపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ జన సంరక్షణ సదస్సు ఉద్దేశం ఏంటంటే బ్యాంకు ఖాతా కలిగిన స్త్రీలు పురుషులు వయస్సు18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు వయస్సు కలిగిన స్త్రీ పురుషులకు వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే పిఎంజెజెబివై రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని అలాగే పిఎంఎస్బివై వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసుగల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే భీమ సొమ్ము లభిస్తుంది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాంబాబు, గ్రామ దీపిక బుజ్జి మామిళ్ళవారి గూడెం డ్వాక్రా మహిళలు రైతులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాల జేఏసీ ( జేఏసీ )

## చైర్మన్ వర్స ప్రకాష్ , వైస్ చైర్మన్ అలెం కృష్ణ లు ఏకగ్రీవ ఎన్నిక:



మహబూబబాద్ జిల్లా లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం: కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసీ సంఘాలు ,మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ఆదివాసి మాజీ సర్పంచులు, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ,ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9ప్రపంచ



ఆదివాసి దినోత్సవం నిర్వహించడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ( జేఏసీ ): చైర్మన్ వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ అలేం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెసి చైర్మన్ వర్స ప్రకాష్ , వైస్ చైర్మన్ అలేం కృష్ణ మాట్లాడుతూ... ఆదివాసి హక్కులు సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవడం కోసం ఏర్పడినటువంటి ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బయ్యారం మండలంలోని ఆదివాసీలందరూ ఏకమై జేఏసీ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పోలేబోయిన వెంకటేశ్వర్లు ,కన్వీనర్లు సనప సోమేశ్, పులుసం మనేమ్మ రమేష్, ఇర్ప రాజేష్, చాట్ల వెంకన్న,ఇర్ప శ్రీధర్, బొల్లి మల్సూర్, అలెం హరీష్ బాబు, ఇర్పరామారావు, కారం భాస్కర్, అలెం సాంబశివరావు,సూర్ణపాక రాంబాబు, పర్షిక రాజు, చాట్ల సంపత్,బచ్చల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనని ఆసుపత్రి,శాంభవి ఐ విజన్ సెంటర్ వైద్యులు సేవలు అందించారు.ఈ ఆరోగ్య శిబిరంలో ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ జగదీష్ నాయుడు,కంటి వైద్య నిపుణులు కొంకటి అంజయ్య ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 350మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారికి అవసరమైన ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు లయన్ అరుణ సుందరి,కార్యదర్శి లయన్ ఆదర్ష్ వర్ధన్ రాజు,సభ్యులు లయన్ డి నారాయణ రావు,లయన్ కె నర్సయ్య,లయన్ తిరుపతి రెడ్డి,లయన్ జయచందర్,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నీలు,పాఠశాల,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భూస్వామ్య విధానం రద్దు కావాలి , దున్నే వానికే భూమి కావాలి .

## భారత విప్లవోద్యమ రథసారధులు , అమరులు సంస్మరణ సభలో వక్తలు




లోకల్ గైడ్/ ఖమ్మం : భక్తరామదాసు కళాక్షేత్రంలో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం ( మార్క్సిస్టు – లెనినిస్టు ) యుసిసిఆర్ఐ ( ఎం.ఎల్ ) పార్టీ ఆధ్వర్యంలో భారత విప్లవ పంథా నిర్మాతలు అమరులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు , తరిమెల నాగిరెడ్డి మరియు శిష్టా విజయ్ శర్మ ల"సంస్మరణ సభ"ను యుసిసిఆర్ఐ ( ఎం.ఎల్ ) పార్టీ నాయకులు కామ్రేడ్ కె.ఎర్రబాబు అధ్యక్షతన జరిగింది . ఈ "సంస్మరణ సభ"లో ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించి ఒక నిమిషం మౌనం పాటించారు . అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్)



రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డాక్టర్ జతిన్ కుమార్ పాల్గొని మాట్లాడారు . దేవులపల్లి వెంకటేశ్వరరావు బండమీది చందుపట్ల గ్రామంలో జన్మించి విద్యార్థి దశనుండే అభ్యుదయభావాలు ఆకట్టి కమ్యూనిస్టు పార్టీ ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నారని అన్నారు . బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి వందేమాతరం ఉద్యమంలో పాల్గొని విప్లవానికి నాంది పలికి , ఆ నాటి తెలంగాణ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు , దేశముఖ్ గుండాల వెట్టి చాకిరి గురవుతున్న సామాన్య ప్రజలను సంఘటిత పరచి "తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం"స్వయంగా నిర్వహించి పది లక్షల ఎకరాల భూములను పంచుకొని , మూడువేల గ్రామాలలో ఎర్రజెండాను ఎగురవేశారు . ఈనాడు భారతదేశంలో ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని , భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి .. సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు ముందుకు కొనసాగుతాయని అని భారత విప్లవోద్యమ నిర్మాతలు కామ్రేడ్స్ డి.వి , టి.ఎన్ లు చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నాము . ఈ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు . ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.విజయేందరావు మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బారత పాలకవర్గాలు 78 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చి పూర్తికావస్తున్న భూమి సమస్యలపై పోరాడుతున్న ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలోనీ గిరిజనులపై నిర్బంధం కొనసాగిస్తుంది . అయిన తాము పోడుకొట్టిన భూములను సైతం సాధించే వరకు మా పోరాట%శీ% ఆగదు అని పోడు భూములపై గిరిజన , గిరిజనేతర పేదలు అందరిని ఐక్యతతో విప్లవోద్యమంగా ప్రజలను ముందుకు కదిలిస్తూ పోరాటాలు త్యాగ ఫలితమే భారత విప్లవ రథసారదులు కామ్రేడ్ డి వి , టి.యన్ లకు అందించే అసలైన నివాళి అని అన్నారు . కామ్రేడ్ విజయ్ శర్మ డి వి,టి యన్ రూపొందించిన లైన్ ను ఏకీభవించి పార్టీలోకి వచ్చి50 సంవత్సరాలు అయి 40 సంవత్సరాలు అజ్ఞాతంలో ఉండి , 10 సంవత్సరాలు ప్రజల మధ్య జీవనం సాగించిన గొప్ప విప్లవ త్యాగమూర్తి కామ్రేడ్ విజయ్ కు మనమ%శీ%దిస్తున్న అసలైన నివాళి అని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ ఎర్రయ్య , గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నెబోయిన వెంకటాద్రి , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య , భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్ట్ లెనినిస్టు ట యుసిసిఆర్ఎల్ ( ఎం.ఎల్ ) ఊ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్) జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణా చారి , గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తి రామచంద్రయ్య మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు , ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు . ఈ"సంస్మరణ సభ"లో నవోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు .

## కమ్యూనిటీ పోలీసింగ్ తో ప్రజల్లో మైత్రి పెంచుకోవాలి..

### నేరాలు అదుపుకు సిబ్బంది కఠినంగా వ్యవహరించాలి.

### ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ ఎఎస్పి ఎస్ చిత్తరంజన్ జైనూర్ పోలీస్ స్టేషన్, సిఐ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డుల నిర్వహణ,స్టేషన్ పరిసరాల శుభ్రత,సిబ్బంది విధినిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.అనంతరం స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ముఖ్యంగా పోలీస్ స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని,పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని,గ్రామ చరిత్ర షీట్లను పూర్తిస్థాయిలో అప్డేట్ చేయాలని,గ్రామ పోలీస్ అధికారుల వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ప్రతి గ్రామ పోలీస్ అధికారి తన గ్రామాన్ని నిరంతరం సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుంటు సమాచారం సేకరించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ రిసెప్షన్‌ను ప్రజలకు దరఖాస్తు దారులకు సౌకర్యవంతంగా నిర్వహించాలని,ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని,కేసుల విచారణను వేగంగా,న్యాయపూర్వకంగా పూర్తిచేయాలని ఆయన తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి పహారా విధులను బలోపేతం చేయాలని,మహిళలపై నేరాలు,గృహ భేధాలు,దొంగతనాలు,హత్యలు వంటి తీవ్ర నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రతి కేసును చట్టబద్ధంగా సమర్థంగా నిర్వహించి ప్రజల్లో భద్రతాభావం కలిగించే విధంగా పనిచేయాలని ఆదేశించారు.స్టేషన్ రిసెప్షన్‌ను ప్రజలకు సులభంగా,స్నేహపూర్వకంగా నిర్వహించాలని,మహిళల ఫిర్యాదుల విషయంలో సున్నితంగా స్పందించాలని,మహిళా హెల్ప్‌డెస్క్ పనితీరు పర్యవేక్షించాలని,అదేవిధంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,ప్రతి సిబ్బందికి సైబర్ నేరాల నియంత్రణ అవగాహన శిక్షణ కల్పించాలన్నారు.పెండింగ్ కేసులపై లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని వేగంగా పరిష్కరించాలని,లాంగ్ పెండింగ్ ఎన్ బి డబ్ల్యు ల అమలుపై చర్యలు వేగవంతం చేయాలని,యువతలో అవాంఛనీయ ప్రవర్తన,గ్యాంగ్ కల్చర్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని,ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేసి,అన్ని మతపరమైన సామాజికంగా సున్నితమైన అంశాలను ముందుగానే గుర్తించి నివారించాలని ఆయన అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ద్వారా ప్రజలతో మైత్రి పెంచాలని ప్రతి పోలీస్ అధికారి చట్టబద్ధంగా,నిబద్ధతతో పనిచేయాలని,ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రవర్తించాలనీ,శాంతి భద్రతలు పరిరక్షణలో నిరంతరం చురుగ్గా ఉండాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే సారు జర రోడ్లను పట్టించుకోండి....

## గుంతలతో అస్తవ్యస్తంగా మారిన ప్రధాన రోడ్లు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు ప్రధాన రహదారి గుంతల మయమై పట్టణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని,ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ఇదే తంతు కొనసాగుతుందని ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు.మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంవత్సర కాలంలో మూడు నెలలు మాత్రమే రోడ్డు సక్రమంగా ఉంటుందని,తాత్కాలికంగా మట్టి పోసి నింపడమే తప్ప రోడ్డుకు శాశ్వత పరిష్కారం మాత్రం చేయడం లేదని అన్నారు.రోడ్డు గుంతలు పడడం వల్ల ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయి కాళ్లు చేతులు విరగొట్టుకున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని,దీంతో ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని ప్రభుత్వ అధికారులు లగ్జరీ కార్లలో కాకుండా ద్విచక్ర వాహనాలపై తిరిగితే రోడ్ల పరిస్థితి అర్థం అవుతుందని తెలిపారు.ఇప్పటికైనా బెల్లంపల్లి ఎమ్మెల్యే స్పందించి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు కొత్త రోడ్డును వేయించి నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.అదేవిధంగా మున్సిపాలిటీ లోని ప్రధాన రోడ్లు దుమ్ముతో ప్రజల్ని ఎంతో ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,తొగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం భరోసా అవగాహన కార్యక్రమం"




మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ టౌన్ పరిధిలో లోకల్ గైడ్:విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం.చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.బాలల రక్షణ చట్టాలు మరియు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలిమహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై షీ టీం ఎస్ఐ సునంద మరియు భరోసా ఎస్ఐ ఝాన్సీ సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్ ,పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని బాధితులు100 లేదా షీ టీం నెంబర్ అయినా 8712656 935, నెంబర్ కానీ ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా( టి. సేఫ్ ) ట్రావెల్ షేప్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.భరోసా ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళ వర్గంపై జరుగుతున్న నేరాలు, ఇలాంటి చర్యల నుండి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి మరియు విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన, ఫోక్సో చట్టం చట్టం గురించి భరోసా యొక్క పనితీరు విధులు గురించి మరియు బాలల రక్షణ చట్టాల గురించి వివరించారు.యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి సదానందం గారు మరియు అధ్యాపక సిబ్బంది, షీ టీం/ఉమెన్ సెల్ ఎస్.ఐ. ఆనందం షీ టీం సిబ్బంది అరుణ పార్వతి, సౌభాగ్య, రమేష్,భరోసా సిబ్బంది రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**

**- అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తాం.**

**- ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేశానికి రోల్ మోడల్.**

**- 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వలేదు.**




లోకల్ గైడ్/ తాండూర్: ప్రజా సంక్షేమమే ధ్యేయం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా,పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అర్హులైన పేదవారికి రేషన్ కార్డుల పంపిణీ చేశారు. దీంట్లో భాగంగా,యాలాల్ మండలం దౌలాపూర్ లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ.20 కోట్లతో నియోజకవర్గానికి మంజూరైన ఆరు 33/11 కేవి సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన, తాండూరు పట్టణంలో దాదాపు రూ.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు .అనంతరం పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామ సమీపంలో ఉన్న జీపిఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి మాట్లాడుతూ...గత ఎన్నికల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాము అని ఏదైతే ఆమె ఇచ్చామో...ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందిన కుటుంబాలు ఎవరైతే ఉన్నారో తక్షణమే పనులు మొదలుపెట్టాలని ఆయన సూచించారు.పనులు మొదలు పెట్టిన వెంటనే బిల్లులు వస్తాయని, ఎవరు ఆందోళన చెందొద్దని భరోసాని ఇచ్చారు.అంతేకాకుండా, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అభివర్ణించారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, డీసీసీబీ చైర్మన్ సత్యయ్య, ఎస్పీ నారాయణ రెడ్డి, జిల్లా విద్యుత్,రెవిన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండల అధికారులు,నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలి.

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

బట్టి విక్రమార్క కు వినతి పత్రం అందజేత.



లోకల్ గైడ్/ తాండూర్: కోట్ పల్లి,బంట్వారం పెద్దేముల్ మూడు మండలాలను కలిపి... పెద్దేముల్ లో సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మంగళవారం వినతి పత్రం అందజేశారు.తాండూరు పర్యటనలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, మండల అధ్యక్షుడు గోపాల్, మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపాల్,డిఏ నరసింహులు, తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ....పెద్దేముల్ లో పోలీసు సర్కిల్ ఆఫీస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ, వ్యవసాయ ఏడీఈ,పంచాయత్ రాజ్ ఏఈ, విద్యుత్ ఏఈ...కార్యాలయాలు పెద్దేముల్ లో ఏర్పాటు ఉప ముఖ్యమంత్రి కి కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ధారాసింగ్,తట్టేపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టిపిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి,మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్,రాము నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ఆనందచారి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ

వనమహోత్సవం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి...

మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి రఘునాథపాలెం మండలంలో అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



లోకల్ గైడ్/ ఖమ్మం: భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం పనులు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుకోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో పాటు మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్ళు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఒ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారికి చీర, సారె శ్రీ లక్ష్మీశ్రీనివాస సేవా ట్రస్ట్లి,



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్):కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ తన కరుణారస వీక్షణంతో ఓరుగల్లు ప్రజల ఇలవేల్పుగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి అమ్మవారికి శ్రీ లక్ష్మీశ్రీనివాస సేవా ట్రస్ట్, మహబూబాబాద్ అధ్యక్షులు శ్రీ బి. కృష్ణా రెడ్డి అధ్వర్యంలో పోచమ్మమైదాన్ రత్నా హోటల్ నుండి భద్రకాళి దేవస్థానం వరకు మేళతాళాలతో సుమారు 300 మంది భక్తులు ర్యాలీగా విచ్చేసి శ్రీ భద్రకాళి అమ్మవారికి చీర, సారె తో పాటు 51 రకాల స్వీట్లు వివిధ రకాల పండ్లు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఛైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తాగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరిరాము, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, ఈఓ శేషుభారతి ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు తదితరులు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి భక్తి శ్రీనివాస్ భార్గవి దంపతులు, కార్పోరేటర్లు, చాద స్వాతిరెడ్డి, దేవరకొండ విజయలక్ష్మీ-సురేందర్, శ్రీ లక్ష్మీశ్రీనివాస సేవాసమితి కార్యదర్శి ప్రేమలత, వైస్ ప్రెసిడెంట్ నాగజ్యోతి, సభ్యులు రజనీ రెడ్డి, వనజ తో పాటు సుమారు 300 మంది సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.కె. శేషుభారతికార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్,తెలిపారు.

## వికారాబాద్:అనంతగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో



( లోకల్ గైడ్): ప్రస్తుత విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ డి.రమాదేవి గారు తెలిపారు. ఖాళీగా ఉన్న బైపిసి,ఎంపిసి గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ నెల 31వ తేదీన ఉదయం 9:00 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు(కులం,ఆదాయం,పదవ తరగతి మెమో :1%6% సారి పొస్టెన మెమో) 3 పాస్ పోర్టుసైజ్ ఫోటోలు,3 సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకొని హాజరుకావాలని తెలిపారు. అభ్యర్థుల నుండి ఆప్షన్లను మధ్యాహ్నం 1:00 గంటల వరకే తీసుకోబడును.అదేరోజు సాయంత్రం. 4:00 గంటలకు అర్హుల జాబితాను ప్రదర్శిస్తామని తెలియజేశారు.

# రాష్ట్రంలో ప్రతి మహిళా బలోపేతం కావాలి రాష్ట్ర మంత్రి సీతక్క

కామారెడ్డి ,లోకల్ గైడ్ :రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి కళ్యాణ మండపంలో దోమకొండ, బీబీపేట్ మండలాల్లోని లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ , అదనపు సభ్యుల చేర్పు లేఖలను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మరియు ప్రభుత్వ సలహాదారు ( ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమం) షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందచేశారు. ఈ



సందర్భంగా దోమకొండ మండలంలోని 352 మంది లబ్ధిదారులకు, బీబీపేట్ మండంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ , అదనపు సభ్యుల చేర్పు లేఖల పంపిణీ చేశారు.జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు పేద వారికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందించిందని, తిరిగి ఈ రోజు పంపిణీ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా ఒక్క బియ్యం కొరకు పెట్టే ఖర్చు ఎంత తగ్గుతుందో ఒక సారి ఆలోచించుకోవాలని అన్నారు. పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని. మూడు నెలలకు సరిపడా సరుకులు ముందస్తు గానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు అన్ని కేవలం మహిళల పేరిట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు .మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందని భావించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మొదటగా చేతిలో చిల్లి గవ్వ లేక పోయిన చదువుకోడానికి, పనులకు వెళ్లే అడ కూతుళ్ళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామనీ అన్నారు . దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్దింటి బిడ్డల కోసం 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా 26 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, కోటి రూపాయలు స్త్రీ నిధి అందిస్తున్నామని, ఈ డబ్బులను వృధా చేసుకోరాదని సూచించారు . మహిళా సంఘంలో ఎవరైన ఆపదలో ఉంటే వారికి ఆ సమయంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు , ప్రమాదవశాత్తు మహిళ చనిపోయే వారికి 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం





జరుగుతుందని అన్నారు. రాష్ట్రం లో ఇప్పటి వరకూ చనిపోయిన వారికి 40 కోట్ల రూపాయలను, ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా 2 లక్షల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని, అదేవిధంగా 60 ఏండ్లు దాటన మహిళకు, 15 సంవత్సరాలు దాటిన బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని. ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు ప్రతి నెల అద్దె బస్సుల రాబడిని అందించడం జరిగిందని అంతేకాకుండా కుట్టు మిషన్ పై ఆధారపడిన వారికి స్కూల్ యూనిఫామ్ పని అప్పగించడం, పెట్రోల్ బ్యాంకులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు . ప్రభుత్వం ఏదైనా పేదలకు రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయడం ఆగకూడదని గతంలోనే చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తల్లి దండ్రుల లేని పిల్లలకు మిషన్ వాత్సాల్య కార్యక్రమం కింద నెలకు సబ్సిడీ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ అవకాశం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబీర్ అలీ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాల తరువాత నూతన రేషన్ కార్డులు దాదాపు 4 వేల పైన పంపిణీ చేయడం జరిగిందని, కొత్తగా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో జమ చేయడం జరిగిందని అన్నారు . ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇది ఇందిరమ్మ రాజ్యమని అందరి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. లబ్దిదారులందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ లేదని ఒక్క తెలంగాణ లోనే సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొంత కాలంలోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు . మహిళలు కోటీశ్వరులను చేయాలని లక్ష్యం తో వారిని వివిధ ఉపాధి సౌకర్యాలు ,వ్యాపారం లో సైతం రాణించడానికి పెట్రోల్ పంపులు, బస్సుల కొనుగోలు వంటి వాటికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు . అలాగే ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామని అన్నారు . అలాగే ఇండ్లు లేని పేదలు ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షలు ప్రభుత్వం ఇస్తున్నదని అన్నారు . ఇళ్ల మంజూరులో చిన్న చిన్న సమస్యలతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మండలం ఆర్థికంగా వెనుకబడి ఉందని 85 శాతం మహిళలు బీడీ కార్మికులగా ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమలో చివరిగా అనాథ పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులను, నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజి 45 సంఘాలకు 5 కోట్లు, స్త్రీనిధి ఒక కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేసి వనమహోత్సవం కార్యక్రమలో భాగంగా మంత్రులు , కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ (రెవెన్()వి . విక్టర్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్, డిఆర్డిఒ, జిల్లా సంక్షేమ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా ఆరోగ్య కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు . ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంగళవారం భిక్కనూరు మండలం జంగంపల్లి పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ఏఎన్సి చెకప్, తదితర వివరాలను వాకబు చేశారు. ఆసుపత్రి పరిధిలో తరచు ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ఆశాల ద్వారా ఏఎన్సి చెకప్, సామ్/మామ్ పిల్లల ఆరోగ్య సంరక్షసక్రమంగా ఉండాలని, మండలంలో ఎక్కడ నీరు నిలువ కాకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను రిజిస్టర్లలో నమోదు చేయడంతోపాటు వాటిని ధృవీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కాకుండా చూడాలని, ఇసుక, మొరం కొరకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ విద్యాధికారి ప్రభుకిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పగడ్బందీగా ఆరోగ్య కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు . ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంగళవారం భిక్కనూరు మండలం జంగంపల్లి పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ఏఎన్సి చెకప్, తదితర వివరాలను వాకబు చేశారు. ఆసుపత్రి పరిధిలో తరచు ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ఆశాల ద్వారా ఏఎన్సి చెకప్, సామ్/మామ్ పిల్లల ఆరోగ్య సంరక్షసక్రమంగా ఉండాలని, మండలంలో ఎక్కడ నీరు నిలువ కాకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను రిజిస్టర్లలో నమోదు చేయడంతోపాటు



వాటిని ధృవీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కాకుండా చూడాలని, ఇసుక, మొరం కొరకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ విద్యాధికారి ప్రభుకిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా

ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ



లోకల్ గైడ్/ ఖమ్మం: ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు.ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరు మురళి, కమిషన్ సభ్యులకు వినతి. మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .((లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి , కమిషన్ సభ్యులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ వచ్చిన సందర్భంగా మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ ప్రతినిధులు వారిని కలిసి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న లోపాల గురించి , చందంపేట మండలంలోని మూసివేయబడిన, మూసి వేయడానికి సిద్ధంగా ఉన్న స్థితిగతుల గతుల గురించి మెమోరాండం సమర్పించారు. చందంపేట మండల పరిధిలో గల పొగిళ్ల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 48 మంది విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల నుండి ఒకే ఉపాధ్యాయుడు ఉన్న విషయాన్ని విద్యా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆ మండలంలో ఉన్న ప్రజలు ప్రభుత్వం ఉపాధ్యాయులను పంపించి పాఠశాలలకు సరియైన సదుపాయాలు కల్పిస్తే మా పిల్లలను పాఠశాలలకు పంపిస్తామని చెప్పినారని విద్యా కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి సానుకూలంగా స్పందించి ఇట్టి విషయాన్ని పరిశీలన చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కనపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, సహాయ కార్యదర్శి లక్ష్మల్ల మధు, గద్దం వెంకటరమణ, ఏ జరీన పాల్గొన్నారు

## కాల్పుల విరమణను ఉల్లంఘించిన కంబోడియా : థాయ్ ఆర్మీ



సురిన్ : కాల్పుల విరమణను కంబోడియా ఉల్లంఘించిందని థాయిలాండ్ ఆర్మీ మంగళవారం వెల్లడించింది. పూర్తిగా అటవీ ప్రాంతంతో కూడిన తమ సరిహద్దులో దాడులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సోమవారం మలేషియాలో జరిగిన శాంతి చర్చల తర్వాత, అర్ధరాత్రి నుండి కాల్పుల విరమణ ప్రారంభమవుతుందని ఇరుదేశాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే సమయంలో, కంబోడియా దళాలు తమ భూభాగంలోని అనేక ప్రాంతాల్లో సాయుధ దాడులు ప్రారంభించినట్లు తమ వర్గాలు గుర్తించాయని థాయిలాండ్ ఆర్మీ ప్రతినిధి వింథాయ్ సువారీ అన్నారు. ఇది ఒప్పందాన్ని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడమే కాకుండా పరస్పర విశ్వాసాన్ని దెబ్బతీసే స్పష్టమైన ప్రయత్నం అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. థాయిలాండ్ తగిన విధంగా స్పందిస్తుందని, ఆత్మరక్షణ కోసం తమ చట్టబద్ధమైన హక్కును వినియోగించుకుంటుందని అన్నారు. ఈ వార్తలను కంబోడియా ఖండించింది. అర్ధరాత్రి 12 గంటలకు కాల్పుల విరమణ తర్వాత ఆర్మీని వెనక్కి రప్పించినట్లు కంబోడియా ప్రధాని హున్ మానెట్ పేర్కొన్నారు.

## అమిత్‌షా ఎందుకు రాజీనామా చేయలేదు



న్యూఢిల్లీ : పహల్గాం దాడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు రాజీనామా చేయలేదని మంగళవారం లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ కేంద్రాన్ని నిలదీశారు. పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్ చర్చ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి దారితీసిన నిఘా వైఫల్యాన్ని, ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రాన్ని భద్రతా సిబ్బంది కాపలా లేకుండా ఎందుకు వదిలివేశారని ప్రశ్నించారు. పహల్గాం దాడికి ముందు ఈ ఉగ్రవాదులను భద్రతా దళాలు ఎందుకు గుర్తించలేదు. ఈ ప్రభుత్వంపై విశ్వాసంతో బైసారన్‌కు వెళ్లిన 26మంది పౌరులను గాలికి వదిలివేసిందని అన్నారు. 2019లో ఏర్పాటైన టిఆర్‌ఎఫ్ 25 ఉగ్రదాడులకు పాల్పడి ఆర్మీ అధికారులు, పౌరులు మరియు పోలీసులను చంపింది. టిఆర్‌ఎఫ్‌ను 2023లోనే ఉగ్రవాద సంస్థగా ప్రకటించారు. ఈ భద్రతా వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ఎవరైనా రాజీనామా చేశారా అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. బిజెపి ఎంపిలు నెహ్రూ గురించి ప్రస్తావించగా.. ప్రియాంక మండిపడ్డారు. మీరు గతం గురించి మాట్లాడుతున్నారని, తాము వర్తమానం గురించి మాట్లాడుతున్నామని అన్నారు. మీరు అధికారంలో ఉన్న 11ఏళ్లకైనా బాధ్యత వహించాలని అన్నారు. 26/11 దాడులకు బాధ్యత వహిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రి రాజీనామా చేశారని, ఉగ్రవాదులందరినీ అక్కడికక్కడే మట్టుబెట్టారని కేంద్రానికి గుర్తు చేశారు.

## పహల్గాం దాడి ఉగ్రవాదులు మృతి

### లోక్‌సభలో అమిత్‌షా వెల్లడి



న్యూఢిల్లీ : లోక్‌సభ మంగళవారం ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడులపై చర్చను కొనసాగిస్తోంది. పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లోక్‌సభకు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం దాడి సూత్రధారులకు ప్రధాని మోడీ తగిన సమాధానమిచ్చారని అమిత్‌షా పేర్కొన్నారు. పహల్గాం దాడి తర్వాత 1055మందికి పైగా సాక్షులను ఎన్‌ఐఎ విచారించిందని అన్నారు. ఒక బషీర్, పర్వేజ్ ఈ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారని, ఎకె-47, ఎంఐ-9 కార్బైడ్ తుపాకులతో కాలినడకన వారు బైసారన్‌కు చేరుకున్నారని అన్నారు. ఆపరేషన్ మహదేవ్‌లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు మరణించారని, వారికి ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారని అన్నారు. ఈ ఉగ్రవాదులు ఎపిసిఒ ఉగ్రదాడికి కూడా పాల్పడ్డారని అన్నారు. ఉగ్రవాదులకు సంబంధించిన పాకిస్తానీ ఓటరు ఐడి, తుపాకీ లైసెన్స్‌లు మరియు పాకిస్తానీలో తయారైన చాక్లెట్లు ఉన్నాయని అన్నారు. ఒక మాజీ హోంమంత్రి పాకిస్తాన్ క్లీన్ చిట్ ఇచ్చి, ఆధారాలు లేకుండా పాకిస్తాన్‌పై ఎందుకు దాడి చేశామని ప్రశ్నించారని కాంగ్రెస్ ఎంపి చిదంబరంను ఉద్దేశించి అన్నారు. 130 కోట్ల మంది భారతీయ పౌరులు మిమ్మల్ని క్షమించరని కాంగ్రెస్‌ఎంపిని అమిత్‌షా హెచ్చరించారు. వివిధ అంశాలపై చర్చ కోరుతూ ఇచ్చిన వాయిదా తీర్మానాలను రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వాయిదా అభ్యర్థనలు చైర్మన్ ఇచ్చిన వివరణాత్మక ఆదేశాలకు అనుగుణంగా లేవని డిప్యూటీ చైర్మన్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేయడంతో.. ఆయన సభను మధ్యాహ్నం 2.00గంటలకు వాయిదావేశారు.

## ఢిల్లీలో భారీ వర్షాలు ..

## విమాన కార్యకలాపాలకు అంతరాయం



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఉదయం నుండి భారీ వర్షం కురుస్తోంది. దీంతో పలు రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విమాన రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. ఈదురుగాలుల కారణంగా విమాన కార్యకలాపాలకు ఇబ్బందులు ఉండవచ్చని ఎయిరిండియా తెలిపింది. ప్రయాణికులు విమానాశ్రయానికి వెళ్లే ముందు విమాన సమయాన్ని నిర్థారించుకోవాలని, అదనపు సమయాన్ని కేటాయించుకోవాల్సి వుంటుందని ఎయిరిండియా ఎక్స్‌లో పేర్కొంది. ఢిల్లీ మరియు ధర్మశాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నట్లు స్పైస్ జెట్ కూడా పేర్కొంది. ఢిల్లీకి భారత వాతావరణ శాఖ (ఐఎండి) రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీ అంతటా, ఎన్‌సీఆర్ ప్రాంతాలకు అలర్ట్ జారీ చేసింది. రానున్న గంట లేదా రెండు గంటల్లో తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆగస్ట్ 4 వరకు దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనా వేసిన సంగతి తెలిసిందే. రానున్న రోజుల్లో వాయువ్య, ఈశాన్య మరియు తూర్పు భారతదేశంలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

# భూకంపం వస్తోంది.. జాగ్రత్త..!

### ఆండ్రాయిడ్ ఫోన్లలో 'ప్రకంపనల' హెచ్చరిక

### 5 ఏళ్ల కిందటే అందుబాటులోకి తెచ్చిన గూగుల్

### 98 దేశాల్లో 79 కోట్ల మందికి అలర్ట్స్ జారీ

### ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల ఫోన్లలో ఏఈఏ



ఫోన్ అంటే కాల్స్, మెసేజెస్, వినోదమేనా? అంతకు మించి.. చూడ్డానికి చిన్న పరికరమే కావొచ్చు కానీ కొన్ని సందర్భాల్లో ప్రాణాలను కాపాడే సంజీవని కూడా. అవును మీరు చదువుతున్నది నిజమే. భూకంప కేంద్రం నుంచి తీవ్రత చుట్టుపక్కల ప్రాంతాలకు విస్తరించేలోపే.. విపత్తు రాబోతోందని యూజర్లను హెచ్చరించే వ్యవస్థ ఆండ్రాయిడ్ ఫోన్లలో ఉంది. మొబైల్‌లోని యాక్సిలరేషన్ సెన్సార్ల ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ ప్రపంచంలో భూకంప ప్రభావిత ప్రాంతాలలో నివసించే ప్రజలకు సందేశాల రూపంలో హెచ్చరిస్తోంది. ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్ (ఏఈఏ) వ్యవస్థను ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసిన టెక్నాలజీ దిగ్గజం గూగుల్ 2020 నుంచి ఆండ్రాయిడ్ ఫోన్లలో పరిచయం చేసింది. ప్రాథమిక (ప్రైమరీ వేవ్స్), ద్వితీయ (సెకండరీ వేవ్స్) భూకంప తరంగాలను ఈ వ్యవస్థ గుర్తిస్తుంది. ఏఈఏ సిస్టమ్ ఇప్పటి వరకు 98 దేశాలలో భూకంప ప్రభావిత ప్రాంతాలలో నివసించే ప్రజలకు హెచ్చరికలను పంపింది. ఇప్పటి వరకు 18,000 పైచిలుకు భూకంప సంఘటనలకు సంబంధించి 79 కోట్లకుపైగా అలర్ట్స్ జారీ చేసింది. ఈ వ్యవస్థ ఇప్పుడు నెలకు సగటున 60 హెచ్చరికలను పంపుతోంది. దాదాపు 1.8 కోట్ల మంది కనీసం ఒక హెచ్చరికనైనా అందుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల మంది ఆండ్రాయిడ్ యూజర్లకు ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. గూగుల్, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ సీస్మాలజీ ల్యాబొరేటరీ మూడు సంవత్సరాలుగా ఈ వ్యవస్థ పనితీరు, పద్ధతులను వివరిస్తూ డేటాను విడుదల చేశాయి.

### సెకన్ల ముందు హెచ్చరిక..

భూకంపం వచ్చే కొన్ని సెకన్ల ముందు యూజర్లకు ఏఈఏ హెచ్చరిక సందేశాన్ని పంపుతుంది. భూకంప తీవ్రత సాధారణంగా ఉండే అవకాశం ఉంటే 'మీరు జాగ్రత్త' అని, ముప్పు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంటే ఆడియో రూపంలో వార్నింగ్‌తోపాటు పారాహుషార్ అంటూ హెచ్చరిస్తుంది. భూ ప్రకంపనలను గుర్తించడానికి ఫోన్‌లోని యాక్సిలెరోమీటర్ సాయంతోనే భూ ప్రకంపనలను ఈ వ్యవస్థ గుర్తిస్తుంది. భూకంప తరంగాలు ఫోన్‌ను చేరగానే ఆ సమాచారాన్ని గూగుల్ సర్వర్లకు పంపుతుంది. ఒక ప్రాంతంలోని ఇతర ఫోన్ల నుంచి కూడా ఇలాంటి సమాచారమే వస్తే భూకంపం సంభవించినట్టు గూగుల్ నిర్ధారిస్తుంది. అత్యంత తీవ్రంగా భూమి కంపించకముందే ప్రభావిత ప్రాంతంలో.. ఆండ్రాయిడ్ ఫోన్‌ను వాడుతున్న వారికి ఈ వ్యవస్థ హెచ్చరికలను పంపుతుంది. భూకంప తరంగాల కంటే వేగంగా హెచ్చరికలను ప్రసారం చేయడానికి ఏఈఏ కాంతి వేగాన్ని ఉపయోగిస్తుంది.

### యూఎస్‌తో మొదలు..

ఏఈఏ వ్యవస్థ తొలుత 2020లో యూఎస్‌లో మొదలైంది. 2021లో న్యూజిలాండ్, గ్రీస్‌లో, ఆ తర్వాత మిగిలిన దేశాలకు విస్తరించారు. ఈ వ్యవస్థ హెచ్చరించిన సంఘటనల్లో 2023లో టర్కీ-సిరియా (రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.8), ఫిలిప్పీన్స్ (6.7), నేపాల్ (5.7), 2025 ఏప్రిల్‌లో టర్కీలో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపాలు ఉన్నాయి. ఇప్పటివరకు గుర్తించిన సంఘటనలలో 2,000 కంటే ఎక్కువ తీవ్ర భూకంపాలు ఉన్నాయి. ఇక ఏఈఏ బృందం 2023 ఫిబ్రవరి-2024 ఏప్రిల్ మధ్య 15 మందిని సర్వే చేస్తే.. 79% మంది ఈ హెచ్చరికలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. భూకంపం రాకముందే హెచ్చరిక అందుకున్నట్టు 5.4 లక్షల మంది చెప్పడం విశేషం.

### కోట్లాది మందికి..

2023 నవంబర్‌లో ఫిలిప్పీన్స్‌లో 6.7 తీవ్రతతో భూకంపం సంభవించినప్పుడు.. భూకంపం ప్రారంభమైన 18.3 సెకన్ల తర్వాత ఈ వ్యవస్థ మొదటి హెచ్చరికను పంపింది. అత్యంత తీవ్ర ప్రకంపనలు సంభవించిన భూకంప కేంద్రానికి దగ్గరగా ఉన్నవారికి 15 సెకన్లపాటు మెసేజులు పంపారు. దూరంగా ఉన్నవారికి, తక్కువ ప్రకంపనలు వచ్చిన ప్రాంత యూజర్లకు ఒక నిమిషంపాటు అలర్ట్స్ జారీ చేశారు. ఇలా మొత్తంగా 25 లక్షల మందిని అప్రమత్తం చేశారు. 2023 నవంబర్‌లో నేపాల్‌లో 5.7 తీవ్రతతో భూకంపం వచ్చినప్పుడు కోటి మందికిపైగా హెచ్చరికలు అందాయి. 2025 ఏప్రిల్‌లో టర్కీలో భూమి కంపించడం ప్రారంభమైన 8 సెకన్ల తర్వాత మొదటి అలర్ట్ జారీ అయింది. ఈ ఘటనలో 1.1 కోట్ల మందికిపైగా ఈ సందేశాలు అందుకున్నారు. అలర్ట్స్ అందుకోవాలంటే వినియోగదారులు వైఫై లేదా సెల్యులార్ డేటా కనెక్టివిటీని కలిగి ఉండాలి. ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్, లొకేషన్ సెట్టింగ్స్ రెండూ ఆన్‌లో ఉండాలి. భూకంప తీవ్రత సాధారణంగా ఉండే అవకాశం ఉంటే 'మీరు జాగ్రత్త' అని, ముప్పు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంటే ఆడియో రూపంలో వార్నింగ్‌తోపాటు పారాహుషార్ అంటూ హెచ్చరిస్తుంది.

# సభలో సిందూరం

### ఆపరేషన్ సిందూర్‌పై వాడీవేడీ చర్చ

### పార్లమెంట్‌లో సోమవారం కొనసాగిన రభస

### బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై చర్చ చేపట్టాలని

### రాజ్యసభలో పట్టుబట్టిన విపక్షసభ్యులు

### పార్లమెంట్ మకర ద్వారం ముందు

### విపక్షాల ఆందోళనలు



న్యూఢిల్లీ: పహల్గాం ఉదంతం, ఆపరేషన్ సిందూర్‌పై తక్షణం చర్చ జరపాలన్న విపక్షాల డిమాండ్లకు తలొగ్గి సోమవారం వివరణలతో చర్చను మొదలెట్టిన అధికార పక్షం, ప్రభుత్వ వివరణను తీవ్రంగా తప్పుబడుతూ విపక్షసభ్యులు చేసిన నినాదాలతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ప్రభుత్వం తరఫున రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లు లోక్‌సభలో సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనను బలంగా వినిపించారు. ఇదేసమయంలో జైశంకర్ ప్రసంగాన్ని విపక్ష సభ్యులు అడ్డుకోవడం, అడ్డుకున్నందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యంచేసుకుని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించడంతో సభలో ఆగ్రహావేశాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఓవైపు ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతుండగానే బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపైనా చర్చ జరపాలని విపక్ష సభ్యులు రాజ్యసభలో పట్టుబట్టారు. దీంతో సభ పలుమార్లు వాయిదాపడి చివరకు అర్థాంతరంగా ముగిసి మంగళవారానికి వాయిదాపడింది.

### పాక్ కాళ్లబేరానికి వచ్చింది

తొలుత లోక్‌సభలో ఆపరేషన్‌సిందూర్‌పై చర్చపై రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. " ఆపరేషన్ సిందూర్ అనేది ముమ్మాటికీ చరిత్రాత్మకమైన సైనిక చర్య. ఉగ్రవాదంపై అత్యంత ప్రభావవంతమైన భారత విధానాన్ని ఈ ఆపరేషన్ ప్రపంచానికి చాటింది. యుద్ధరంగంలో తమ ధైర్యసాహసాలను ప్రదర్శించిన ధైర్యవంతులైన సైనికులందరికీ నా సెల్యూట్. పాక్ పౌరులకు, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పక్కా ప్రణాళికతో ఈ ఆపరేషన్‌కు పథకరచన చేశారు. కేవలం ఉగ్రవాదులకే భారీ నష్టం చేకూర్చాం. కేవలం 22 నిమిషాల్లో 9 కీలక ఉగ్రస్థావరాలపై మెరుపుదాడి చేసి మన సత్తా చాటాం. ఊహించని మెరుపుదాడితో చేష్టలుడిగిన పాక్ డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్(డీజీఎంఓ) స్వయంగా ఫోన్ చేసి తమకు ఉద్రిక్తతలను పెంచే ఉద్దేశ్యంలేదని స్పష్టంచేశారు. ఆలోపు పాక్ జరిపిన డ్రోన్, క్షిపణి దాడులను మన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు విజయవంతంగా నిర్వీర్యంచేశాయి. మన దాడులకు ప్రతీగా పాక్ జరిపిన దాడుల్లో భారత్‌లో ఏ ఒక్క కీలక స్థావరం, ఆయుధాగారం దెబ్బ తినలేదు. ఉగ్రవాదుల స్థావరాలు, వాళ్లకు మద్దతిచ్చేవాళ్లను అంతంచేసేందుకే ఆ ఆపరేషన్. లక్ష్యం నెరవేరిన కారణంగానే ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశాం. ఇందులో ఎవరి బలవంతం, ప్రోద్బలం, ప్రమేయం లేవు. బయటిశక్తుల (అమెరికా, ట్రంప్) కారణంగానే పాక్‌పై మనం దాడులను ఆపేశామనడంలో వాస్తవం లేదు. భారత వాయుసేన అసాధారణ దాడులు, సరిహద్దు వెంట ఆర్మీ దీటైన జవాబుకు తోడు నావికాదళం దాడులకు దిగొచ్చన్న భయాలతో పాక్ కాళ్లబేరానికొచ్చింది" అని రాజ్‌నాథ్ స్పష్టంచేశారు. "మమ్మల్ని విపక్షాలు అడగదల్చుకుంటే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా? అని ఒక్కటే ప్రశ్న వేయాలి. అందుకే మేం అవును అని సూటి సమాధానం చెప్తాం. పాక్ దాడుల్లో మన సైనికులెవరూ వీరమరణం పొందలేదు. ఏ పరీక్షలోనైనా ఫలితమే ముఖ్యం. పరీక్ష రాసేటప్పుడు పెన్సిల్ విరగడము, కలం కనిపించకుండా పోవడమూ సాధారణం. పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమే ముఖ్యం. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను సైనికదళాలు 100 శాతం కచ్చితత్వంతో సాధించాయి. పాక్‌తోగానీ మరే ఇతర దేశంతోగానీ ఎప్పుడూ విజయవంతమైన ప్రభుత్వాల సారథ్యంలో స్నేహాన్నే భారత్ కోరుకుంటోంది. గతంలో భారత్ 'లాహోర్ బస్సు యాత్ర' బాషలో మాట్లాడితే ధూర్త పాక్‌కు బోధపడలేదు. వాళ్లకు అర్థమయ్యేలా ఈసారి మేం 'బాలాకోట్ దాడి' భాషలో మాట్లాడాం. భారత్ ఏ దేశంతోనైనా కరచాలనం కోసం స్నేహహస్తమే అందిస్తుంది. చేతిని మెలిపెట్టాలని చూస్తేమాత్రం ఆ చేతినే విరిచేస్తుంది. పౌరుల ప్రాణాలకు హాని తలపెట్టాలని చూస్తే భారత్ ఏ స్థాయిలో విరుచుకుపడుతుంతో ఆపరేషన్ సిందూర్ కళ్లకుకట్టింది. భారత్‌ను ఏనాటికీ ఓడించలేమని పాక్ పాలకులకు అర్థమైంది. అందుకే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నారు. కానీ అది వాళ్లనే మింగేస్తోంది. అమాయక పాక్ ప్రజలనూ చంపేస్తోంది. ఆపరేషన్ ముగియలేదు. పాక్ మళ్లీ తోక జాడిస్తే మళ్లీ సిందూర్ మొదలవుతుంది" అని రాజ్‌నాథ్ అన్నారు.

### వాణిజ్య అంశాల్లో సిందూర్ ప్రస్తావన రాలేదు:

జైశంకర్‌ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడారు. "ఆపరేషన్ సిందూర్ వేళ ట్రంప్, మోదీ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదు. అమెరికాతో వాణిజ్యానికి, ఈ ఆపరేషన్‌కు సంబంధం లేదు. ది రెసిస్టెంట్ ఫ్రంట్‌ను అంతర్జాతీయ ఉగ్రసంస్థగా ప్రకటించడంలో విజయంసాధించిన భారత దౌత్యానికి కృతజ్ఞతలు చెప్పాల్సిందే. మనం పాక్ నడిబొడ్డులోని బహావల్పూర్, మురిద్కేలోని స్థావరాలను నేలమట్టంచేయగలమని ఎవరైనా ఊహించారా?. పహల్గాం దాడిని బ్రిక్స్, క్వాడ్ కూటములేకాదు ఎన్నో దేశాలు ఖండించాయి. పాక్‌పై దాడిచేశాక దాడులను ఆపాలని పాక్ నుంచే అభ్యర్థన వచ్చింది. కానీ మేం పాక్ డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్(డీజీఎంఓ) నుంచి అభ్యర్థన వస్తేనే ఆపుతామని చెప్పాం" అన్నారు.

### ప్రతిపక్షాలపై అమిత్ షా ఆగ్రహం..

విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తుంటే విపక్ష సభ్యులు పదేపదే అడ్డుత గిలారు. హోం మంత్రి అమిత్ షా జోక్యంచేసుకుని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. "ఆపరేషన్ సిందూర్‌పై మంత్రి జైశంకర్ చేసిన ప్రకటనను కాంగ్రెస్ సభ్యులు అస్సలు విశ్వసించట్లేరు. బయటివాళ్లు (ట్రంప్) చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్‌కు నమ్మకం ఎక్కువ. మీ పార్టీలో విదేశీయుల అభిప్రాయాలకు ఎంతటి విలువుందో ఇప్పుడే తెలుస్తోంది. మీ అభిప్రాయాలను పార్లమెంట్‌పై రుద్దకండి. విదేశీయులను నమ్మినందుకే మీరు విపక్షంలో కూర్చున్నారు. ట్రంప్ వంటి విదేశీయుల మాటలను ఇలాగే నమ్ము తూ పోతే మీరు ఇలాగే మరో 20 సంవత్సరాలు విపక్షంలోనే ఉండిపోతారు" అని వ్యాఖ్యానించారు.

### ప్రశ్నలు కురిపించిన కాంగ్రెస్

చర్చలో కాంగ్రెస్ తరఫున లోక్‌సభలో ఉపనేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. " పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకునే ఉద్దేశం మోదీ సర్కార్‌కు లేనట్లుంది. నిజంగా తిరిగి హస్తగతం చేసుకునే ఆలోచనే ఉంటే హఠాత్తుగా ఆపరేషన్ సిందూర్‌ను ఎందుకు ఆపాల్సి వచ్చింది?. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పీఓకేను స్వాధీనంచేసుకుంటాం?. పాక్, భారత్ పరస్పర సైనిక చర్యలకు ముగింపు పలికింది తానేనని ట్రంప్ 26 సార్లు ప్రకటించుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది?. భారత్, పాక్ యుద్ధం ఆపితేనే వాణిజ్యం కొనసాగి స్తానని ట్రంప్ అమెరికా వాణిజ్య కత్తిని చూపి బెదిరించారా?. ఇంట్లో చొరబడి మరీ చంపుతామని ఇప్పటికి ఎన్నోసార్లు మోదీ అదే డైలాగ్‌లు కొడుతున్నారు. మరి సిందూర్ పరిసమాప్తంకాలేదని, పాక్ దాడిచేస్తే మళ్లీ మొదలవుతుందని వాళ్లే చెబుతున్నారు. అలాంటప్పుడు సిందూర్ విజయవంతమైందని ఎలా అంటారు? యుద్ధం చేయడం తమ విధానం కాదంటారు? మరి సిందూర్‌వేళ చేసిందేంటి? వాళ్ల అధీనంలోని భూభాగాన్ని స్వాధీనంచేసుకోవడానికి సిందూర్ చేయలేదంటున్నారు. మరి దేని కోసం చేసినట్లు? సిందూర్ వేళ ఎన్ని యుద్ధవిమానాలను కోల్పోయాం?" అని గొగోయ్ ప్రశ్నించారు.

### డిప్యూటీ చైర్మన్‌కు 26 నోటీసులు

బిహార్ ఓటర్ల జాబితా అంశంతోపాటు ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకూలీలు వివక్షను ఎదుర్కొనే పలు అంశాలపై రాజ్యసభలో చర్చించాలంటూ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు మొత్తం 26 వాయిదా తీర్మానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఆయన తోసిపుచ్చారు. జోరీఅవర్ సెషన్‌ను మొదలుపెట్టాలని నామినేటెడ్ సభ్యురాలు సుధామూర్తిని హరివంశ్ కోరగానే విపక్షసభ్యులు ఆందోళన పెంచారు. ఓటు చోరీని ఆపాలి అని నినాదాలుచేశారు. దీంతో మధ్యాహ్నం సెషన్‌లోపే సభ రెండుసార్లు వాయిదాపడింది. తర్వాత సభ మొదలైనా మళ్లీ ఇదే పునరావృతమైంది. దీంతో సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదావేశారు. తర్వాత సభ మొదలైనా విపక్షసభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలిస్తూ సభ జరక్కుండా అడ్డుకున్నారు. దీంతో చేసేదిలేక సభను మంగళవారానికి వాయిదావేశారు.,

# అమ్మతనానికో రేటు



అమ్మతనానికో రేటు పెట్టేశారు.. ఇష్టానుసారం అమ్మేస్తున్నారు ఐవీఎఫ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా ఒక్కో జంట నుంచి రూ.10 లక్షల నుంచి 15 లక్షల వరకూ లాగేస్తున్నా పిల్లలు కావాలనే ఆశతో వస్తున్న దంపతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. అయినా అడిగే నాథుడు లేడు ఎవరు ఎంతచెబితే అంత ఆదివారం సికింద్రాబాద్‌లోని ఒక సంతాన సాఫల్యత కేంద్రంలో జరిగిన ఘరానా మోసం దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతోంది. ఒక చిన్నారికి క్యాన్సర్ రావడంతో తల్లిదండ్రులకు కలిగిన అనుమానం 'సృష్టి' సంతాన సాఫల్య కేంద్రం నిర్వాకం పేరుతో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తెచ్చింది. పుట్టిన బిడ్డ తమ వీర్యకణాలతోనే కలిగిందా లేదా అనే అనుమానంతో డీఎన్ఏ పరీక్ష చేయించగా.. అసలు నిజం వెలుగులోకి వచ్చింది. అతి సహజంగా, సాఫీగా సాగే ప్రక్రియ గర్భధారణ. అదేంటో కొందరికిదే అత్యంత సంక్లిష్టంగా మారుతుంది. ఏండ్లకేండ్లు సంతానం కోసం నిరీక్షిస్తున్నా కలగానే మిగిలిపోతుంటుంది. పెండ్లై ఏండ్లు గడుస్తున్నా పిల్లలు లేకపోవడంతో కుటుంబాల ఒత్తిడి, పిల్లలు కలగాలనే ఆశతో చాలామంది దంపతులు ఫెర్టిలిటీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లోనే కృత్రిమ గర్భధారణ పద్ధతులు ఎంత గానో ఆదుకుంటున్నాయి. ఎందరికో సంతాన భాగ్యాన్ని ప్రసాదిస్తున్నాయి.

అయితే సంతానలేమితో మానసికంగా, భావోద్వేగ పరంగా బలహీనంగా ఉండే దంపతులు పిల్లలకోసం ఎంతైనా ఖర్చు పెట్టడానికి సిద్ధపడుతుంటారు. ఇదే అదనుగా భావించిన కొన్ని ఫెర్టిలిటీ కేంద్రాలు మోసాలకు తెగబడుతూ మగ బిడ్డకైతే ఒక రేటు ఆడ బిడ్డకైతే మరో రేటు కవల పిల్లలకైతే ఇంకో రేటు.. ఇలా అమ్మతనమివ్వడానికి రేటు కట్టేశాయి వైద్యం పేరుతో ఇష్టానుసారం దోచేస్తూ వారి బలహీనతను క్యాష్ చేసుకుంటున్నాయి. "సంతానం లేని దంపతులకు పిల్లలు కలిగించే పూచీ మాది" అని చెప్పుకొనే సాఫల్య కేంద్రాల నయవంచన ఇది. ప్రపంచ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన మనదేశంలో ఏ వీధికెళ్లినా ఓ ఫెర్టిలిటీ సెంటర్ దర్శనిమిస్తున్నది. ఐవీఎఫ్ నుంచి సరొగసీ వరకూ అన్ని సేవలూ అందించే ఈ క్లినిక్‌లు సాధారణ నర్సింగ్‌హోమ్‌ల కన్నా రద్దీగా ఉంటున్నాయి. ఇండియన్ సొసైటీ ఆఫ్ అసిస్టెడ్ రిప్రొడక్షన్ అంచనా ప్రకారం దేశంలో దాదాపు మూడు కోట్లమంది సంతానరాహిత్యంతో బాధపడుతు న్నారట. సంతానలేమి సమస్య అనగానే మొదట స్త్రీలవైపే వేలెత్తి చూపే సమాజం ఇప్పుడిప్పుడే స్త్రీ పురుషులిద్దరి ఆరోగ్య సమస్యగా చూడడం పెరుగుతోంది. ప్రాథమికంగా ఇది శారీరక స్థితికి సంబంధించినదే అయినప్పటికీ జీవనశైలీ, వాతావరణ ప్రభావం దానిని ఎక్కువగా ప్రభావితం చేస్తుందన్నది కాదనలేని వాస్తవమని ప్రపంచ ఆరోగ్యసంస్థ సైతం స్పష్టంచేస్తోంది. సంతానరాహిత్యానికి జన్యుపరమైన సమస్యలూ కొంత కారణమైనప్పటికీ, కుటుంబ, సామాజిక వాతావరణం, ఒత్తిళ్లూ, ఆహారపుటలవాట్లూ ఆ సమస్యని పెంచుతున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఈ సమస్యలోనూ స్త్రీపురుషులిద్దరి భాగస్వామ్యమూ సమానమన్నది పచ్చి వాస్తవం. సికింద్రాబాద్ స్పెర్మ్ టెక్ సంస్థపై జరిగిన పోలీసుల దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి. మంచి శరీరపుష్టి ఉండి.. క్రీడాకారుల్లా కనిపించే యువకులను వీర్యదానానికి.. మేలిమిరంగు శరీరచ్ఛాయతో.. చక్కటి ఆకర్షణీయంగా ఉండే యువతులను అండ దానానికి ఎంచుకుంటూ బతుకు తెరువుకు భాగ్యనగరం వచ్చి ఉద్యోగాలు దొరక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న యువతకు డబ్బుల ఆశ చూపి వారికి గాలం వేస్తున్నారు నిర్వాహకులు. అంతేకాకుండా అధిక ఎక్కువ అండాలు, వీర్యకణాలు ఉత్పత్తి అయ్యేలా హార్మోన్ ఇంజెక్షన్లు చేస్తూ మరో దారుణానికి ఒడికడుతున్నారు. ఈ ఇంజెక్షన్లను అతిగా తీసుకోవడం వల్ల భవిష్యత్‌లో వంధ్యత్వం దారితీసే ప్రమాదాలు లేకపోలేదని గైనకాలజిస్టుల ఆందోళన పరిస్థితి తీవ్రతను తెలుపుతుంది. ఈ దందా పూర్తిగా అక్రమమే అయినా 'మూడు స్పెర్మ్‌లు ఆరు అండాలు'గా పెరిగిపోతున్నదని పోలీసులే చెబుతున్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ చట్టం 2021, సరోగసీ చట్టం 2021లను ఈ సంస్థ ఉల్లంఘించినట్లు పోలీసులు గుర్తించారు. మనదేశంలో సరోగసీ, స్పెర్మ్ కలెక్షన్లకు సంబం ధించి నిర్దిష్ట చట్టాలున్నాయి. మరి వాటి అమలు ఏందుకు కుంటుబడింది. ఇవి ప్రశ్నలుగానే మిగిలిపో తున్నాయి. విద్యా వైద్యం ప్రయివేటుపరమైన తర్వాత వ్యాపార ధోరణి పెరిగిపోవడం వలన ఇలాంటి అనార్థాలు చోటుచేసుకుంటు న్నాయి. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు చర్యలకు మీనమేషాలు లెక్కిం చడం ఉదాసీనత ప్రదర్శించడంతో ఇలాంటి దందాలు కొనసాగుతు న్నాయి. వీటి తక్షణమే నివారించే దిశగా ప్రభుత్వ చర్యలుండాలి.

# విశ్వంభర ప్రపంచమే వేరట!



గత కొన్ని సినిమాలుగా ఫ్లాపుల్లో ఉన్న మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సోషియో ఫాంటసీ సినిమాతో పాటూ అనీల్ రావిపూడి దర్శకత్వంలో మెగా157ను కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ముందుగా ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా విశ్వంభర. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ రిలీజైంది.

విశ్వంభరపై భారీ అంచనాలు

టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు నెగిటివ్ రెస్పాన్స్ రావడంతో చిత్ర యూనిట్ ఆ టీమ్ ను మార్చి కొత్త వారికి వీఎఫ్ఎక్స్ వర్క్ బాధ్యతల్ని అప్పచెప్పింది. సోషియో ఫాంటసీ సినిమా కావడంతో ఈ సినిమాకు ఎక్కువగా విజువల్ ఎఫెక్ట్స్ అవరసరమవుతుంది. చాలా ఏళ్ల తర్వాత చిరూ నుంచి వస్తున్న సోషియో ఫాంటసీ మూవీ అవడంతో విశ్వంభరపై అందరికీ మంచి అంచనాలున్నాయి.

చిరూ సరసన ఐదుగురు భామలు

ఇదిలా ఉంటే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ వశిష్ట సినిమాలోని క్యాస్టింగ్ మరియు కొత్త విషయాలను వెల్లడించారు. విశ్వంభర సినిమాలో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటిస్తున్నారని వశిష్ట కన్ఫర్మ్ చేశారు. అందులో భాగంగానే త్రిష లీడ్ హీరోయిన్ గా నటిస్తుంటే, ఆషికా రంగనాథన్ సెకండ్ హీరోయిన్ గా నటిస్తున్నారని, మిగిలిన ముగ్గురూ కథలో భాగంగా కనిపిస్తారని, ఆ ఐదుగురు హీరోయిన్లు సినిమాకు చాలా కొత్తదనాన్ని తీసుకొస్తారని వశిష్ట చెప్పారు.

అందుకే అవతార్ తో పోలిక

అయితే విశ్వంభర సినిమాను అవతార్ తో పోలుస్తున్న విషయంపై కూడా డైరెక్టర్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. సినిమాలో విజువల్స్ ఆ కామెంట్స్ కు కారణమై ఉంటాయని, కానీ విశ్వంభర కథ, ఆ సినిమా కోసం తాను సృష్టించిన ప్రపంచం మొత్తం వేరే అని స్పష్టం చేశారు. విశ్వంభర రిలీజ్ ఆలస్యమవడానికి కారణం విజువల్స్ ఎఫెక్ట్స్ వర్క్సేనని ఆయన పేర్కొన్నారు.




మెగా157కు పూర్తి భిన్నంగా..

అనిల్ రావిపూడితో మెగాస్టార్ చేస్తున్న మెగా157 కథకు, విశ్వంభర సినిమా చాలా భిన్నంగా ఉంటుందని, తాము తీసిన సినిమాపై తాను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నామని, ఎక్కడా ఎలాంటి ప్రెజర్ ఫీలవడం లేదని వశిష్ట చెప్పారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న విశ్వంభరకు పోస్ట్ ప్రొడక్షన్ అయిపోయి, వీఎఫ్ఎక్స్ తనకు నచ్చితే అప్పుడే సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నట్టు వశిష్ట తెలిపారు. ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే.




# అల్లు అరవింద్ బిజినెస్
# తక్కువ పెట్టుబడితో జాక్ పాట్ లాభాలు!

ప్రస్తుతం గీతా ఆర్ట్స్, జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై వరుసగా కొత్త సినిమాలు నిర్మిస్తున్నారు. కమర్షియల్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతోపాటు ఇలా డబ్బింగ్, డిస్ట్రిబ్యూషన్ రంగంలో భిన్నమైన సినిమాలకు పచ్చజెండా ఊపుతున్నారు. టాలీవుడ్‌లో గీతా ఆర్ట్స్ బ్యానర్ కు ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. అల్లు అరవింద్ నిర్మాతగా ఉన్న ఈ సంస్థ ఎప్పుడూ తనదైన స్టైల్ లో ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ విషయంలో కొత్తదనం చూపిస్తూ ఉంటుంది. ముఖ్యంగా ఇతర భాషల సినిమాలను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేయడంలో గీతా ఆర్ట్స్ కు సూపర్ జడ్జ్మెంట్ ఉంది. హిట్ అవుతాయన్న అనుమానం వచ్చినా రిస్క్ తీసుకొని, ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇటీవల ఆధ్యాత్మిక నేపథ్యంలో వచ్చిన సినిమాలతో ఈ సంస్థకి మంచి లాభాలు వచ్చాయి. ముఖ్యంగా తక్కువ రేట్ డిస్ట్రిబ్యూషన్ డీల్స్ తో జాక్ పాట్ లాభాలే అందుకున్నారు.

ప్రస్తుతం గీతా ఆర్ట్స్, జీఏ2పిక్చర్స్ బ్యానర్‌పై వరుసగా కొత్త సినిమాలు



నిర్మిస్తున్నారు. కమర్షియల్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతోపాటు ఇలా డబ్బింగ్, డిస్ట్రిబ్యూషన్ రంగంలో భిన్నమైన సినిమాలకు పచ్చజెండా ఊపుతున్నారు. ఆధ్యాత్మిక కథలు, మైథలాజికల్ కాన్సెప్ట్ సినిమాలను సైతం టెస్ట్ చేస్తూ ట్రెండ్ సెట్టర్‌గా మారుతున్నారు. కాంతారా నుంచి..ఛావా ఒకప్పుడు మాస్, కమర్షియల్ సినిమాలే మేజర్‌గా తీస్తూ వచ్చిన గీతా ఆర్ట్స్.. గతంలో కన్నడ హిట్ 'కాంతారా'ను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేసింది. ఆ చిత్రానికి కమర్షియల్ యాక్షన్‌తోపాటు, ఆధ్యాత్మిక కాన్సెప్ట్ ఉన్నా, లోతైన భక్తి అంశమే సినిమాను పాజిటివ్‌గా నిలబెట్టింది. అ సినిమాతో దాదాపు 50 కోట్ల లాభాలు అందుకున్నారు. హిందీలో బ్లాక్‌బస్టర్ అయిన 'ఛావా' వంటి చారిత్రక చిత్రాన్ని కూడా తెలుగులో రిలీజ్ చేయడం గీతా ఆర్ట్స్ కాన్ఫిడెన్స్ ని చూపిస్తుంది. ఈ సినిమా పెట్టిన పెట్టుబడికి డబుల్ ప్రాఫిట్స్ తెచ్చింది. తెలుగు ప్రేక్షకులు హిస్టారికల్ సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపించకపోయినా, ఇలాంటి ప్రయత్నాలకు బ్రాండ్ విలువ పెరిగింది.

GA2 PICTURES

# నిధి మరో పాన్ ఇండియా జాక్ పాట్..!







ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కెరీర్ టాలీవుడ్ మళ్లీ ట్రాక్ ఎక్కేసింది. తెలుగులో మొదటి రెండు సినిమాలు అక్కినేని హీరోలతో చేసి డిజప్పాయింట్ చేసిన అమ్మడు పూరీ డైరెక్షన్ లో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి అదరగొట్టేసింది. ఐతే ఆ తర్వాత తెలుగు సినిమాలు కాకుండా తమిళ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేసింది. మళ్లీ హరి హర వీరమల్లు, రాజా సాబ్ తో తెలుగులో సందడి చేస్తుంది. సినిమాల కన్నా సినిమా రిలీజ్ టైం లో హీరోయిన్స్ చేసే సపోర్ట్ ఎక్కువ కనబడుతుంది. వీరమల్లు సినిమాకు పవన్ కళ్యాణ్ కన్నా ముందు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్ అయ్యింది. అందుకే నిధిని మళ్లీ మళ్లీ చూడాలని ఉందని తెలుగు ఆడియన్స్ అంటున్నారు. ఈ క్రమంలోనే అమ్మడు ఒక పాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్ లో ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. నిధి ఇప్పటికే ప్రభాస్ రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కూడా అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చేలా ఉంది. నెక్స్ట్ నిధి మరో స్టార్ సినిమా అది కూడా పాన్ ఇండియా బొమ్మ లో అవకాశం అందుకుందట. నిజంగానే అది నిధికి జాక్ పాట్ అని చెప్పొచ్చు. అందులో సోలో హీరోయిన్ గా నిధికి ఆఫర్ వచ్చిందట. అది నిజంగానే అమ్మడికి లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. నిధి అగర్వాల్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగులో అదరగొట్టేలా ఉంది. నిధి అగర్వాల్ ఫ్యాన్స్ కి ఈ ఆఫర్లు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ఇంతకీ నిధిని ఓకే చేసిన పాన్ ఇండియా సినిమా ఏంటి.. ఆ స్టార్ హీరో ఎవరన్న డీటైల్స్ త్వరలో తెలుస్తాయి. హరి హర వీరమల్లు వల్ల లాభపడిన వారిలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలో ఆమె రోల్ చాలా తక్కువే సేపు ఉన్నా కూడా అంతకు తగిన ఇంపాక్ట్ చూపించింది. ఐతే వీరమల్లు క్రేజ్ ఆఫ్ స్క్రీన్ పై నిధి ఇమేజ్ ని పెంచింది. ఒక్కసారిగా నిధి గురించి సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. సో నిధి ఈ జోష్ రాజా సాబ్ కి కూడా కొనసాగిస్తే మాత్రం తెలుగు ఆడియన్స్ ఆమెను టాప్ లెవెల్ కి తీసుకెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.

# పాత వీడియోతో ఖుషి కపూర్ పై ట్రోల్స్



సోషల్ మీడియా విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఎప్పుడే వీడియో వైరల్ అవుతుందో ఎవరికీ తెలియడం లేదు. ఎవరో ఎప్పుడో ఏదో సందర్భంలో చెప్పిన మాటలు కూడా బయటకు లాగి వారికి నచ్చినప్పుడు దాన్ని వైరల్ చేయడంలో నెటిజన్లు బాగా ఆరితేరారు. ఇప్పుడు అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కూతురు ఖుషి కపూర్ కు చెందిన ఓ వీడియో క్లిప్ కూడా అలానే వైరల్ అవుతుంది. సైయారాతో అహాన్ కు మంచి హిట్ అయితే ఖుషి కపూర్ గతంలో మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అవడానికి కారణం లేకపోలేదు. దానికి కారణంగా సైయారా సినిమా సక్సెస్. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాతో అహాన్ పాండే మంచి సక్సెస్ ను అందుకున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మించిన ఈ సినిమాలో అనీత్ పడ్డా హీరోయిన్ గా పరిచయమయ్యారు. సైయారాతో అనీత్ పద్దాకు కూడా మంచి మార్కులొచ్చాయి.

### నెట్టింట ఖుషి పాత వీడియో

సైయారా సినిమా హిట్టైన నేపథ్యంలో ఇప్పుడు ఎక్కువగా అహాన్ వార్తల్లో నిలుస్తున్నారు. అందులో భాగంగానే ఖుషి గతంలో తాను అహాన్ సరసన నటిస్తూ అరంగేట్రం చేయాలనుకుంటున్నట్టు మాట్లాడిన వీడియో ఒకటి ఆన్ లైన్ లో వైరల్ అవుతుంది. 2019లో ఖుషి కపూర్ తన అక్క జాన్వీ కపూర్ తో కలిసి నేహా ధూపియా టాక్ షో లో పాల్గొన్నారు.

### అహాన్ తో డెబ్యూ చేయాలనుంది

ఆ షో లో భాగంగా మొదటి సినిమా కోసం ఆర్యన్ ఖాన్, అహాన్ పాండే, మీజాన్ జాఫేరి లలో ఎవరితో జత కట్టాలనుకుంటున్నారని అడగ్గా దానికి ఖుషి కపూర్ అహాన్ పాండే ను సెలెక్ట్ చేసుకున్నారు. కానీ జాన్వీ మాత్రం మీజాన్ పక్కన అయితే ఖుషి బావుంటుందని చెప్పారు. కాగా తర్వాత ఖుషీ కపూర్ ది ఆర్చీస్ సినిమాతో డెబ్యూ చేయగా, అహాన్ పాండే సైయారాతో చాలా పెద్ద హిట్ అందుకున్నారు.

### ఖుషిపై ట్రోలింగ్

ఇద్దరు తమ తమ కెరీర్లో బిజీగా ఉన్న టైమ్ లో ఇప్పుడీ వీడియో ఆన్ లైన్ లోకి రావడంతో నెటిజన్లు దానిపై తమ అభిప్రాయలను షేర్ చేస్తున్నారు. ఒకవేళ ఖుషి కపూర్ సైయారాను చేసి ఉంటే ఆ సినిమా ఫ్లాపయ్యేది ఒకరంటుంటే, దేవుని దయ వల్ల ఖుషి ఈ సినిమాకు వర్క్ చేయలేదని కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు సైయారా హిట్ అయినందుకు అనీత్ ను ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. అయితే ఇంత జరుగుతున్నా ఈ విషయంపై అటు అహాన్ పాండే కానీ, ఇటు ఖుషి కపూర్ కానీ ఎవరూ రెస్పాండ్ అవలేదు. వారిద్దరూ తమ తమ నెక్స్ట్ ప్రాజెక్టులను ఫిక్స్ చేసుకోవడంలో బిజీగా ఉన్నారు.

# కామెరూన్ మార్క్ విజువల్ మాయాజాలం




జేమ్స్ కామెరూన్ అవతార్ ఫ్రాంఛైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి చెప్పాల్సిన పని లేదు. ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే రెండు సినిమాలు విడుదలై సంచలన విజయాలు సాధించాయి. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ వసూళ్లను సాధించడం ఈ ఫ్రాంఛైజీకే చెల్లింది. అవతార్ 2 చిత్రానికి సమీక్షలు ప్రతికూలంగా వచ్చినా వసూళ్లలో ఎక్కడా తగ్గలేదు. ఇప్పుడు కామెరూన్ నుంచి అవతార్ 3 (ఫైర్ అండ్ యాష్) విడుదలకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది డిసెంబర్ లో ఈ మూడో భాగం ప్రేక్షకాభిమానులకు ట్రీటివ్వనుంది. ఇప్పటికే కామెరూన్ ఈ సినిమాకి సంబంధించిన చాలా అప్ డేట్స్ ఇచ్చారు. ఇంతకుముందు 2024 %ణ%23 ఎక్స్‌పోలో అవతార్ 3 ప్రీగ్లింప్స్ ని విడుదల చేయగా దానికి అద్భుత స్పందన వచ్చింది. ఇప్పుడు అవతార్ 3 పూర్తి ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ ఆద్యంతం ఎప్పటిలానే మెరుపులు కనిపించాయి. కామెరూన్ మార్క్ విజువల్ మాయాజాలం విస్మయపరిచింది. ముఖ్యంగా అవతార్ - ది వే ఆఫ్ వాటర్స్ తో పోలిస్తే ఈసారి మూడో భాగం విజువల్స్ ని మరింత గ్రిప్పింగ్ గా చూపిస్తున్నారని అర్థమవుతోంది. ట్రైలర్ ఆరంభమే ఆకాశంలో తేలియాడే, ప్రయాణించే అద్భుత జీవులు లేదా ఆకాశ నావలతో ఆశ్చర్యపరిచారు. ట్రైలర్‌లో జేక్ సుల్లీ కుటుంబం విలన్ వరంగ్ తాలూకా సైన్యంతో పోరాడటానికి దళాలను సంసిద్ధం చేస్తూ కనిపించాడు. సుల్లీ ఫ్యామిలీ తమ ముందు ఉన్న శత్రువును ఢీ కొట్టడానికి క్వారిచ్ (స్టీఫెన్ లాంగ్)తో పొత్తు పెట్టుకుంటారు. పండోర అడవులలోని కొన్ని భాగాలు వరంగ్ (అగ్ని దేవత) మంటల కారణంగా కాలిపోతూ కనిపిస్తాయి. సుల్లీ ఫ్యామిలీ నిప్పుతో చెలగాటమాడటాన్ని చూపించారు కామెరూన్. అతడు అతడి తెగను నాశనం చేసే వరంగ్ (విలన్) -మీ దేవతకు ఇక్కడ ఆధిపత్యం లేదు- అంటూ హుంకరించడం కనిపిస్తుంది. విలన్ తో పోరాటంలే జేక్ సుల్లీ- నితాయిరే తమ కుమారుడిని కోల్పోవడాన్ని కూడా ట్రైలర్ లో చూపించారు. కొడుకును కోల్పోయిన కోపంతో సుల్లీ సేన ఎలాంటి ప్రతిదాడికి దిగిందో సినిమాలో చూడాల్సి ఉంటుంది. అవతార్ 3 చిత్రం 'ఫైర్ అండ్ యాష్ ది వే ఆఫ్ వాటర్' కంటే కొంత పెద్దదిగా ఉంటుందని కామెరూన్ గతంలో అన్నారు. ఈ చివరి చిత్రం 3 గంటల 12 నిమిషాల నిడివితో సాగుతుంది. 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' 19 డిసెంబర్ 2025న థియేటర్లలోకి రానుంది. ఇది మొదటి రెండు భాగాల కంటే పెద్ద విజయం సాధిస్తుందని కామెరూన్ చెబుతున్నారు. 2009లో విడుదలైన మొదటి అవతార్ ప్రపంచవ్యాప్తంగా 2.9 బిలియన్ డాలర్లను వసూలు చేయగా, 2022లో వచ్చిన సీక్వెల్ 'ది వే ఆఫ్ వాటర్' 2.3 బిలియన్ డాలర్లు వసూలు చేసింది. అవతార్ 3 ఇప్పుడు ఏ స్థాయిలో వసూలు చేయనుందో వేచి చూడాలి. అవతార్4 చిత్రం 2029 డిసెంబర్ 21న విడులవుతుంది. అవతార్ 5 చిత్రం 19 డిసెంబర్ 2031న వస్తుంది.



# చీరకట్టులో అనసూయ.. స్టన్నింగ్ స్టిల్స్!



టాలీవుడ్‌లో యాంకర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ఇప్పుడు మరోసారి తన ట్రెడిషనల్ లుక్స్‌తో ఎట్రాక్ట్ చేసింది. బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ చీరకట్టులో అనసూయ పోస్ట్ చేసిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మురారి చెప్పమ్మ పాటను బ్యాక్‌డ్రాప్ మ్యూజిక్‌గా ఎంచుకుని పోస్ట్ చేసిన ఈ ఫోటోలు ఆమె అందం, ఎమోషన్, క్లాస్‌ను బాగా చూపిస్తున్నాయి. వింటేజ్ అండ్ ట్రెడిషనల్ లుక్ మిక్స్ లో కనిపించే ఈ చీర అనసూయ అందాన్ని మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. మినిమల్ మేకప్, జుమ్కాలు, గాజుల హంగు ఇవన్నీ ఆమె లుక్‌ని మరింత రిచ్‌గా మార్చాయి. ఎక్స్‌ప్రెషన్ నుంచి ఎలిగెన్స్ వరకూ, అనసూయ తన స్టన్నింగ్ స్టైలింగ్‌తో మరోసారి ప్రూవ్ చేసింది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, ఆమె మొదట టీవీ యాంకర్‌గా పాపులర్ అయినా, తర్వాత జబర్దస్త్ షోతో ఓ భారీ క్రేజ్ సంపాదించింది. ఆ తర్వాత సోగ్గాడే చిన్నినాయన, రంగస్థలం, పుష్ప వంటి సినిమాల్లో నటించి వెండితెరపైనా ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర ద్వారా ఆమెకి వచ్చిన గుర్తింపు ఇప్పుడు కూడా చర్చలో ఉంటుంది. తాజాగా అనసూయ వెబ్‌సిరీస్‌లలో కూడా కనిపిస్తూ నటనకు విభిన్న రంగులు జోడిస్తోంది. ఆమె సెలెక్ట్ చేసుకునే పాత్రలు, సోషల్ మీడియాలో ఉండే యాక్టివ్ నేచర్, మరియు స్టైలిష్ ఫోటోషూట్లు ఆమెను కంటెంట్ క్రియేటర్లకు, ఫ్యాషన్ ఫాలోవర్లకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుపుతున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన ఫోటోషూట్లు ప్రతి ఒక్కటీ ప్రత్యేకతను చూపించడంలో విజయవంతం అయ్యాయి. ఈ ట్రెడిషనల్ లుక్‌లో అనసూయ అందం మాత్రమే కాదు, ఆమె ఫోటోషూట్స్ కూడా స్పెషల్ గా నిలుస్తున్నాయి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy st.Telangana tate and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499